

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శనివారం, 04 అక్టోబర్ 2025

పేజీలు 14





దేవుడు వరమిచ్చినా... పూజారి కరుణించలేదన్న చందంగా తయారయింది జీఎస్టీ సంస్కరణల పరిస్థితి... కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి వచ్చినా సామాన్య ప్రజలకు ప్రయోజనాలు ప్రస్తుతం అంతంత మాత్రంగానే ఉన్నాయి.



# జీఎస్టీ తగ్గినా ప్రయోజనమేదీ..?

ఇప్పటికీ తగ్గని పలు రకాల వస్తువులు, మందులు

పూర్తిస్థాయిలో అమల్లోకి రాని కొత్త స్లాబులు

కార్లు బైకులపై మాత్రమే తగ్గుదల ప్రభావం

మెడికల్ షాపులో ఇప్పటికీ పాత ధరలకే అమ్మకాలు

**శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:**

ఇప్పుడు దేశంలో 5, 18శాతం జివిస్టి స్లాబులు మాత్రమే ఉన్నాయి. కొత్త సంస్కరణల ప్రకారం 12 శాతం జీఎస్టీ స్లాట్‌లో ఉన్న 99 శాతం వస్తువులు ఇప్పుడు 5శాతం స్లాట్‌లోకి వచ్చాయి. అదేవిధంగా 28శాతం స్లాబ్‌లో ఉన్న 99శాతం ఉత్పత్తులు 18 శాతం స్లాబ్ లోకి వచ్చాయి. ఈ మార్పు వల్ల సాధారణ ప్రజలకు బిగ్ రిలీఫ్ దక్కిందన్న ఆనందం ఎక్కువసేపు నిలవడం కేంద్ర ప్రభుత్వమిచ్చిన ప్రయోజనాలు ఇప్పటిదాకా ప్రజలకు 90 శాతం పైగా చేరలేదనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. మార్కెట్లో వేలాది రకాల వస్తువుల ధరలపై జివిస్టి తగ్గింపు వర్తించింది. ఈ విధానంలో ప్రకటించిన వస్తువుల ధరలన్నీ తగ్గిపోవాలి కానీ ఆ పరిస్థితి ఏవో కొన్ని వస్తువులపై మినహా పెద్దగా ప్రభావం కనిపించడం లేదన్న అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

**తగ్గని నిత్యవసర ధరలు...**

ఇప్పటికే ఉన్న స్టాక్ క్లియర్ అయ్యేంతవరకు కొత్త స్లాబ్లు అమలు

03

శ్రీసత్యసాయి జిల్లాకు 2 రాష్ట్రస్థాయి అవార్డులు,

# 47 జిల్లా స్థాయి అవార్డులు..

జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** స్వచ్ఛమైన గ్రీన్ జిల్లా గా ముందుకు వెళ్లడానికి మనమందరం కృషి చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాల యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర అవార్డులపై జిల్లా కలెక్టర్ పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని గత 15 రోజుల నుండి జరుపుకుంటున్నామన్నారు. మన పరిసరాలు శుభ్రంగా ఉంటే మన మనసు, ఆలోచనలు కూడా శుభ్రంగా ఉంటాయని నమ్మినటువంటి వ్యక్తి మహాత్మా గాంధీ అని అన్నారు. ఆయన అడుగుజాడల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రాష్ట్రంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర అవార్డులు,2025 కు గాను రాష్ట్రస్థాయిలో 2 అవార్డులు వచ్చాయన్నారు. స్వచ్ఛ ఇండస్ట్రీస్ లో భాగంగా కియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు, బెస్ట్ స్వచ్ఛ గ్రీన్ అంబాసిడర్ గా ఎస్. దొడ్డప్ప, గురుగుపల్లి గ్రామం, కదిరి మండలానికి వచ్చాయన్నారు. రాష్ట్రస్థాయిలో అక్టోబర్ 6వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులు మీదుగా అవార్డు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో 47 మందికి అవార్డ్స్ జిల్లా కేంద్రంలో మంత్రుల చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. స్వచ్ఛ గ్రామం, స్వచ్ఛ మునిసిపాలిటీ, గ్రీన్ అంబాసిడర్స్, బెస్ట్ ఆఫీసు,

మిగతా 2లో



# అనంతలో రెచ్చిపోతున్న బియ్యం మాఫియా డాన్లు!

పేదలకు అందాల్సిన బియ్యాన్ని ప్రతిరోజు తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ, పాలిష్ ను పట్టి ఎక్కువ ధరకు స్మగ్లర్లు అమ్ముతున్నారు. ప్రతిరోజు అనంతపురం నుంచి రెండు లోళ్లను పోలీసులకు కళ్ళుగప్పి అక్రమ రవాణా చేస్తున్నారు. వారం రోజుల క్రితం వన్టౌన్ సిఐ వెంకటేశ్వర్లు బియ్యం, స్మగ్లర్లను పిలిపించి ఎన్నడూ లేని విధంగా బైండోవర్ కేసులు నమోదు చేశారు.

అనంతపురం వన్ టౌన్ పరిధిలో ఇద్దరు!!

రూరల్ పరిధిలో ఒకరు ఇటుకలపల్లి సమీపంలో ఒకరు!!

తమ సత్తా చాటుతూ ప్రతిరోజు రెండు లోళ్ళ బియ్యం చిన్నకొత్తపల్లి కు అక్రమ రవాణా చేస్తూ ప్రతిరోజు లక్షల ఆదాయం!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.**

మళ్లీ ఇలాంటి కేసులు రిపీట్ చేస్తే కేసులు కడతానని హెచ్చరించారు అయినప్పటికీ ప్రతిరోజు బియ్యం కొనుగోలు చేస్తూ ఎవరికీ కంటపడకుండా అక్రమ రవాణా చేస్తూ తమ సత్తా చాటుతున్నారు. చాపల నుండి నీరుల వ్యవహరిస్తూ అనంతపురం నగరంలో ఉన్న అన్ని రేషన్ షాపుల వద్ద నుంచి

03




ఇటీవల ఓ గ్రామంలో ఓపెన్ చేసిన బెల్టు షాపు

పట్టణంలోని ఓ షాపులో కొంతమేర షట్టర్ తీయగా మద్యం కొనుగోలు చేస్తున్న దృశ్యం

# మహాత్ముని ఆశయాలు తుంగలోకి

విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

ఎక్సైజ్ అధికారుల లెక్కల్లోనే డ్రైడే

దుకాణాదారులకు వత్తాసు పలుకుతున్న సీఐ

రాయదుర్గం, మేజర్ న్యూస్: అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్మాగాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని చెబుతున్నా... అధికారులు గాని, పాలకులు గాని గాంధీజీ ఆశయాలకు నిలువునా తూట్లు పొడుస్తున్నారు. గాంధీజీ పుట్టిన రోజున మాంసం, మద్యం విక్రయాలు జరుపరాదని చెబుతూ మద్యం షాపులకు ముందురోజు రాత్రి సీజ్ చేయడం అనవాయితీ. అయితే లైసెన్స్ పొందిన మద్యం దుకాణాదారులు మాత్రం గాంధీజి ఆశయాలు తమకు వర్తించవు అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. కఠిన చర్యలు తీసుకోవాల్సిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు కూడా మద్యం వ్యాపారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ, మద్యం విచ్చలవిడిగా అమ్మినా చూసీ చూడనట్టు వ్యవహరించడం గర్హనీయం.

మిగతా 2లో

## శ్రీసత్యసాయి జిల్లాకు 2 రాష్ట్రస్థాయి అవార్డులు, 47 జిల్లా స్థాయి అవార్డులు..

▸▸ మొదటి పేజీ తరువాయి

బెస్ట్ స్కూలు, అన్ని రకాల సెక్షన్లలో ఉన్నవారికి ఈ అవార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించడం, గ్రామస్థాయిలో మున్సిపాలిటీ స్థాయిలో ప్లాస్టిక్ ను నిషేధించడం, అలాగే పర్యావరణం మీద అవగాహన పెంచుకోవడం, పాఠశాలల్లో, కళాశాలలో పర్యావరణం పై వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు, నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇంటింటి నుండి చెత్త సేకరణ, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రజల్లో అవగాహన పెంపొందించడమే కాకుండా, మరుగు దొడ్లు లేకపోయినట్లయితే బహిరంగ మలవిసర్జన చేయకుండా వ్యక్తిగత మరుగుదొడ్లు, సామూహిక మరుగుదొడ్లు ఇవ్వడానికి ప్రభుత్వం వద్ద నిధులు ఉన్నాయన్నారు. ఒక మంచి స్వచ్ఛమైన గ్రీన్ శ్రీ సత్య సాయి జిల్లా గా ముందుకు వెళ్లడానికి మనమందరం కృషి చేయాలన్నారు.

## మహాత్ముని ఆశయాలు తుంగలోకి

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎవరైనా సమాచారం ఇచ్చినా మద్యం దుకాణాదారులపై కాకుండా, అమ్ముతున్న వ్యక్తి పై నిర్వీర్యం చేసే కేసులు బనాయించి చేతులు దులుపుకుంటున్నారు. మద్యం సిండికేట్ దారులతో ప్రతినెలా మామూళ్లు తీసుకోవడం వల్లనే వారిపై కేసులు బనాయించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి.

**షాపులకు సీజ్ వేయడంలోను మతలబే:** మద్యం షాపులకు సీజ్ వేయడంలో కూడా ఎక్సైజ్ అధికారులు జిమ్మిక్కులు ప్రదర్శిస్తున్నారు. షాపుల షట్టర్లకు తాళాలు వేసిన తరువాత అన్నింటికి సీజ్ చేయాల్సి వుండగా, ఒకదానికి సీల్ వేయడం, తాళం వేయని చోట సీల్ వేయడం, వెనుకనున్న తలుపులకు వేయకుండా వదిలేశారు. మహాత్మాగాంధి పుట్టిన రోజు డ్రై డే అనే విషయం ఎవరికి తెలుసులే... అనే నిర్లక్ష్యంతో మద్యం షాపులను సీజ్ కూడా చేయకుండా వదిలివేస్తున్నారంటే ఎక్సైజ్ అధికారులు మద్యం షాపుల యజమానులకు ఎంతగా తమ వంతు సహకరిస్తున్నారో తెలుస్తోంది.

**పట్టణం, గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు:**

డ్రై డే అని చెబుతున్నా గాంధీ జయంతి, దసరా పండుగ కలిసి ఒకే రోజు రావడంతో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. దీంతో మద్యం అమ్మకాలు మాత్రం గురువారం విచ్చలవిడిగా జరిగాయి. షాపులతో ఒప్పందం కుదుర్చుకున్న వ్యక్తులు పాతబస్టాండ్, కేబీ ప్యాలెస్ రోడ్డు, శాంతినగర్, నేతాజీ రోడ్డు. అజీజియా టాకీస్ లో అమ్మకాలు జరిపారు. ఒక్క దగ్గర స్టాకు పెట్టుకుని ఒక్కోసారి 5 నుండి 10 బాటిళ్లు తెచ్చి అమ్మారు. బాటిల్ పై రూ.20 నుండి 50 దాకా అధికధరలకు అమ్మి సొమ్ముచేసుకున్నారు. అలాగే పట్టణంతో పాటు గ్రామాల్లోను విచ్చలవిడిగా వెలిసిన బెల్టు షాపులల్లో గాంధీ జయంతి రోజున మద్యం ఏరులై పారింది. విచ్చలవిడి మద్యం అమ్మకాలపై ఎక్సైజ్ సీఐ మహేష్ కుమార్ ను వివరణ కోరడానికి ఫోన్ లో సంప్రదించగా ఆయన ఫోన్ రిసీవ్ చేయకపోవడం గమనార్హం.

## త్రాగునీరు, ఆరోగ్యం, ఉపాధి హామీ పథకం పై సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ




బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : బ్రహ్మసముద్రం మండలంలో సంతే కొండాపురం గ్రామపంచాయతీ యందు సర్పంచ్ మల్లెల వనిత ఆధ్వర్యంలో ఘనంగా గ్రామసభ జరపడం జరిగినది. కార్యక్రమంలో డి ఎల్ డి ఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామసభ యొక్క ముఖ్య ఉద్దేశం పనులకు గుర్తింపు ప్రాధాన్యత క్రమం వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించడం సభలో గ్రామాలలో మంచినీటి సమస్య ఆరోగ్య సమస్య ఉపాధి హామీ పథకం పనుల పురోగతి గురించి విఫలము చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో సర్పంచ్ మల్లెల వనిత మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా ఈ సభ నిర్వహించినందుకు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, సభకు హాజరుకాని అధికారులు గూర్చి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని సభముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రంగనాయకులు, పంచాయతీ కార్యదర్శి అనిత, సింగిల్ విండో ప్రెసెంట్ ఓబులేసు, సచివాలయ ఉద్యోగులు ప్రియాంక, శ్రీదేవి హనుమంతు, ఆరోగ్య సిబ్బంది సల్మా, మల్లేశ్వరి, ఉద్యోగుల వార్డు సభ్యులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### గాంధీ జయంతి రోజున జోరుగా

# మద్యం అమ్మకాలు

**విచ్చలవిడిగా మద్యం విక్రయం.. మొద్దు నిద్రలో అధికారులు**

**అధికారుల చేతివాటంతో గాంధీ జయంతి రోజున చెలరేగిపోయిన మద్యం నిర్వాహకులు**



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా మహాత్మా గాంధీ జయంతిని దేశ నాయకులు, రాష్ట్ర నాయకులు, అధికారులు గాంధీ జయంతిని నిర్వహిస్తుంటే మండల కేంద్రమైన బ్రహ్మసముద్రం మండల పరిధిలోని విచ్చలవిడిగా గాంధీ జయంతి రోజున మద్యాన్ని విక్రయిస్తున్న నిర్వాహకులు గుట్టు చప్పుడు కాకుండా బెల్ట్ షాపుల్లో మద్యాన్ని విక్రయించడం మండలంలో చోటుచేసుకుంది. అధికారుల చేతివాటంతో ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులులో బెల్ట్ షాపులు నిర్వహించడంతో పాటు గాంధీ జయంతి రోజున మండలంలో మద్యం విక్రయిస్తున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడం అధికారుల చేతివాటంతో ఈ వ్యవహారం జరిగిందని ప్రజలు, స్థానికులు వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో పవిత్రమైన మహాత్మా గాంధీ జయంతి వేడుకలను అపవిత్రం చేశారని, మహిళలు స్థానికులు స్వాతంత్ర సమరయోధులు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్, సివిల్ పోలీసులపై ఆరోపణలు వెళ్లబుచ్చుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గాంధీ జయంతి రోజున మద్యం విక్రయిస్తున్న నిర్వాకులపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు చేయూతనివ్వడంతో పాటు, ఎన్నికల సమయంలో బెల్టు షాపులను నిర్వహించకుండా అరికట్టతామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పినప్పటికీ బ్రహ్మసముద్రం మండల ప్రతి గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహించడం, అధిక ధరలకు విక్రయించి ప్రజల రక్తాన్ని మద్యం విక్రయిదారులు, బెల్ట్ షాప్ నిర్వాహకులు ప్రజలపై మరింత భారాన్ని మోపుతున్నారని, మండల ప్రజలు సంబంధిత అధికారులపై వాపోతున్నారు.

## గాంధీ జయంతి జరుపుకున్న పూర్వ విద్యార్థులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతిపిత శ్రీ మహాత్మా గాంధీ 156వ జన్మ దినోత్సవ సందర్భంగా పాఠశాలలో 1988-89 సంవత్సరం పూర్వ విద్యార్థులు నిర్మించిన గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జయంతి సందర్భంగా పూర్వ విద్యార్థుల మాట్లాడుతూ 30 కోట్ల భారతీయులను ఏకతాటిపై నడిపించి, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదులను భారత దేశము నుండి తరం కొట్టిన గొప్ప వ్యక్తి గాంధీ అని, అహింస, సత్యాగ్రహం అనే ఆయుధాలతో గొప్ప విజయాన్ని సాధించిన మహెూన్నతుడు గాంధీజీ అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, రుద్రమణి, రఘు, కృష్ణమూర్తి, రామలింగా, అనిల్ కుమార్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## పశుసంవర్ధక శాఖ జెడిని కలిసిన ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ..



అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పశుసంవర్ధక శాఖ జెడిని ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం కలిశారు. ఆల్ డిపార్ట్మెంట్ జేఏసీ కమిటీ జిల్లా చైర్మన్ ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, హాస్పిటల్ అటెండెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి రంగనాయకమ్మ, ట్రెజరర్ సాకే చంద్ర, వైస్ ప్రెసిడెంట్ బాబు నాయుడు, ఈసీ సభ్యులు ఆదినారాయణ వన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనులు గుర్తింపు ప్రణాళిక ప్రక్రియపై గ్రామసభలు..

**ఉపాధి హామీ ఏపీఓ పోలేరయ్య..**



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉపాధి హామీ పనులపై అవగాహన ప్రక్రియ ఆయా గ్రామాలలో పనులు గుర్తింపు పై గ్రామ సభలు శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీవో పోలేరయ్య మాట్లాడుతూ ముద్దలాపురం, అరవకూరు, కలగళ్ల, మరుట్ల, కమ్మూరు, గోటుకూరు,గ్రామపంచాయతీలలో ప్లానింగ్ ప్రాసెస్ ఎఫ్ వై 2026-27 సంవత్సరానికి సంబంధించిఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టడం పనుల గుర్తింపు ప్రణాళిక ప్రక్రియపై గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఏపీఓ పోలేరయ్య,ఈసీ రాజష్ కుమార్ సంబంధిత గ్రామపంచాయతీల సాంకేతిక సహాయకులు,సచివాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ పోషణమాస కార్యక్రమం, సెక్టార్ సమావేశం ఏర్పాటు



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రాయల చెరువు అంగన్వాడి కేంద్రం నందు సెక్టార్ సమావేశం నిర్వహించడం జరిగింది. అంగన్వాడి సూపర్వైజర్ శంషాద్ బేగం ఆధ్వర్యంలో రాష్ట్రీయ పోషణ మాసవ కార్యక్రమం మరియు సెక్టార్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ ఎస్ సాజిదా బేగం హాజరైనారు. సాజిదా బేగం మాట్లాడుతూ పోషణ మాసొత్సవాలలో భాగంగా కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్ లో పురుషులు కూడా భాగస్వామ్యం కావాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు ఎత్తులు బరువులు ఎలా గుర్తించాలి. ఆరోగ్యం మరియు విపోషకాహార విద్య సరైన తల్లిపాల పద్ధతులను ప్రోత్సహించడం పిల్లలను ఆకలి పరీక్ష ద్వారా గుర్తించడానికి ఉపయోగించే ఒక నిర్ధారణ పద్ధతి టి హెచ్ ఆర్ బాలామృతంతో నిర్వహించబడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ శంషాద్ బేగం, కోఆర్డినేటర్ పల్లవి మరియు అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు అందరూ హాజరైనారు.

## మహిషాసుర మర్దినిగా కొల్హాపూర్ మహాలక్ష్మి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా విజయదశమి పర్వదినం రోజున అనంతపురం హెచ్.ఎల్.సి కాలనీ వద్ద వెలిసిన కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారు మహిషాసుర మర్దినిగా దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణగా గావించారు.

## గ్రామదేవత ఆలయంకు పంచలోహ విగ్రహ వితరణ



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని గ్రామ దేవత ఆలయానికి పంచలోహ విగ్రహన్ని వితరణ చేశారు. గ్రామ ప్రజలు కొంగు బంగారంగా గ్రామదేవత కుందుర్పమ్మ ఆలయానికి అదే గ్రామానికి బెంగళూరులో వ్యాపారం నిర్వహిస్తున్న పల వల్లి కృష్ణ శ్రీమతి మాల కుందుర్పమ్మ పంచవిగ్రహ మూర్తిని ఆలయ అర్చకులకు దాసరి శ్రీనివాసులకు శుక్రవారం అందించారు.

## రీ సర్వే సద్వినియోగం చేసుకోండి..

**- ఆర్డీవో వసంతకుమార్**




కుందుర్పి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూరిసర్వే కార్యక్రమం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కళ్యాణదుర్గం వసంత కుమార్ తెలియజేశారు. మండల పరిధిలోని ఆపిలేపల్లి గ్రామంలో శుక్రవారం మూడో విడత భూ రిసర్వేపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథి ఆర్డిఓ మాట్లాడుతూ రీసర్వే వల్ల ప్రజలకు కలిగే లాభాలుపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామచావిడి నుంచి రామస్వామి దేవాలయం వరకు ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ తిప్పేస్వామి, మండల ఇన్చార్జి సర్వేయర్, రీసర్వే డిప్యూటీతహసిల్దార్,వీఆర్వో,సర్వేశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# గొంతు కోసుకున్న వ్యక్తి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో హల్చల్

**- వైద్యం అందించకపోవడంతో పరిస్థితి విషమం**

**- తనకు వైద్యమే వద్దంటూ నిరాకరణ**

**- చోద్యం చూసిన ఉన్నతాధికారులు - పర్యవేక్షణ గాలికి వదిలేశారు**

**- ఆసుపత్రిలో నిత్యం ఘటనలు**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గురువారం రాత్రి ఉరవకొండకు చెందిన శేఖర్ అనే వ్యక్తి హల్చల్ సృష్టించాడు. గురువారం సాయంత్రం ఉరవకొండ పట్టణంలోని చావాలా రోడ్డు లో ఉన్న వ్యవసాయ పొలంలో బ్లేడుతో గొంతు కోసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడిన అతనిని ఉరవకొండ ఆసుపత్రికి అక్కడి నుంచి మెరుగైన వైద్య సేవల కోసం 108 సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి చేరుకొని గంటల తరబడి వేచి ఉన్న అతనికి వైద్యం అందించడంలో వైద్యులు తీవ్ర నిర్లక్ష్యం చేశారు. దీంతో తీవ్ర రక్తస్రావం అవుతున్న అతను ఒక్కసారిగా తన మానసిక స్థితిని పూర్తిగా కోల్పోయాడు. సకాలంలో వైద్యం అందించి ఉంటే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదంటూ తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి.

**పర్యవేక్షణ గాలికి వదిలేసారు :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పర్యవేక్షణను సంబంధిత అధికారులు పూర్తిగా గాలికి వదిలేసార. గతంలో సూపర్ అంటే వ్యవహరించిన వైద్యుడు నిత్యం పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యతలను డిప్యూటీ సూపరింటెండెంట్ లకు అప్పగించారు. దీంతో వారు ప్రతి రోజు రోజువారి దినచర్యలో భాగంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆయా విభాగాలను తప్పనిసరిగా పరిశీలించేవారు. కానీ ప్రస్తుతం ఓ అనధికారిక అధికారి పూర్తి బాధ్యతలను స్వీకరించిన నేపథ్యంలో అధికారాన్ని అంతా తన గుప్పెట్లో పెట్టుకుని డమ్మీ సూపరింటెండెంట్ గా వ్యవహరిస్తున్న ఉన్నతాధికారిని పూర్తిగా చేతకాని తత్వంతో వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నా. కనీసం ఆయా విభాగాలను పరిశీలించే వారే కరువయ్యారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇంత తతంగం జరుగుతున్న రెసిడెన్షియల్ గా మెడికల్ ఆఫీసర్లు ఉండాల్సిన కనీస బాధ్యతను కూడా పూర్తిగా మరిచిపోయారు. ప్రభుత్వ సొమ్ముతో ఆసుపత్రి ప్రాంగణంలో ప్రత్యేకమైన క్యాబిన్లు ఏసీలను ఏర్పాటు చేసుకొని తమ రాజరికని అనుభవిస్తున్నారే తప్ప రోగులకు అందించాల్సిన వైద్యంలో జరుగుతున్న అలసత్వం పై కనీసం నోరు మెదపది పరిస్థితి నెలకొంది.

**రాష్ట్ర మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఇది పరిస్థితి :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వ్యవహారం పూర్తిగా చేయి జారిపోయింది. ఉన్నతాధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితం అవడంతో ఆసుపత్రిలో కిందిస్థాయి ఉద్యోగుల ఆటలు ఇష్టానుసారంగా కొనసాగుతున్నాయి. గురువారం రాత్రి వైద్యం కోసం వచ్చిన రోగికి వైద్యం అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేసిన అధికార యంత్రాంగం పై కనీస చర్యలు కనీసం పర్యవేక్షించిన దాఖలాలు కూడా లేకపోవడంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వ్యవహారం పూర్తిగా అటకెక్కిందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయకపోవడం ఆసుపత్రిలో ఏమి జరుగుతుందో కనీసం తెలుసుకునే బాధ్యతను కూడా పూర్తిగా మరిచిపోయారని విమర్శిస్తున్నారు. అప్పటికప్పుడు పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో విషయం సర్దుమనిగింది. ప్రధాన బాధ్యతను పోషించాల్సిన వైద్యులు ఏమయ్యారంటూ ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

# జీఎస్టీ తగ్గినా ప్రయోజనమేదీ.?

▸▸ మొదటి పేజీ తరువాయి

చేయలేమని వ్యాపారులు పేర్కొనడం విడ్డూరంగా ఉంది. అదే ధరలు పెరిగితే మాత్రం ఏ మాత్రం ఆలస్యం లేకుండా పెంచిన ధరల ప్రకారం పాత స్టాక్ ను సైతం వ్యాపారులు అమ్మే పరిస్థితి ఉంటుంది. ఎక్కడా కూడా తగ్గించిన ధరల బోర్డులు కనిపించలేదు. పాలు, కూరగాయలు నిత్యవసర వస్తువుల ధరల్లో ఎలాంటి మార్పు కనిపించలేదు. వ్యాపారులు పాత రేట్లకే సరుకులు అమ్ముతున్నారు. ఇదేమని కొనుగోలుదారులు వ్యాపారులను ప్రశ్నించగా పాత జిఎస్టి చెల్లించి సరుకులు తీసుకొచ్చామని కొత్త సరుకులు వచ్చేం తవరకు పాత సరుకు రేట్లు కొనసాగుతాయని నిర్మోహమాటంగా చెబుతున్నారు. జీఎస్టీ స్లాబుల్లో మార్పు నేపథ్యంలో పాత స్టాక్ మీద ముద్రించి ఉన్న గరిష్ట చిల్లర ధర మార్చి పాత స్టాక్ మీద ముద్రించి ఉన్న గరిష్ట ధర ను మార్చి కొత్త ధరలతో స్టిక్కర్ వేసేలా కేంద్రం వెసులుబాటు ఇచ్చింది. ఈ మేరకు సెప్టెంబర్ 9వ తేదీన మార్గదర్శికాలు కూడా జారీ చేసింది. కానీ తయారీ సంస్థలు విక్రయించే వ్యాపార సంస్థలు వాటిని పాటించడం లేదు.

**కార్లు బైకులకే తగ్గింపు ధరలు.. :** బైకులపై రూ. 7000 నుంచి రూ.15 వేల వరకు కార్లపై రూ.50 వేల నుంచి రూ.1.90 లక్షల వరకు ధరల తగ్గించడమే కాకుండా షో రూమ్ ల వద్ద బోర్డులు సైతం ఏర్పాటు చేశారు. దీంతో కొత్త వాహనదారులకు పండుగ వచ్చినట్లయింది. దీంతో కొందరు వాహనాలను బుక్ చేసుకోగా మరికొందరు నచ్చిన బైకు కార్లను డెలివరీ తీసుకున్నారు. ఏది ఏమైనా కార్లు బైకుల షోరూంల యాజమాన్యాలు జిఎస్టి తగ్గించడం వల్ల అందుకు తగ్గట్టు వ్యాపారాలు కూడా జోరందుకున్నాయి.

**జీఎస్టీ తగ్గింపులు మందుల్లో మతలబు :** ఇక వైద్యానికి సంబంధించి అత్యవసర మందులు వస్తువులపై కొత్త జీఎస్టీ లో తగ్గింపులు ఉన్నాయి. కానీ ఆ తగ్గింపు ఏమీ కనిపించడం లేదు. పాత ఎమ్మార్పీవి అంటూ మెడికల్ షాపు వారు దోపిడీ చేస్తున్నారన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం మందులపై జిఎస్టిని గణనీయంగా తగ్గించింది. కానీ ప్రజలకు మాత్రం ఆ మేరకు ఆ ధర కనబడడం లేదు. అధిక శాతం దుకాణాల్లో బిల్లులు కూడా ఇవ్వకపోవడంతో జిఎస్టి తగ్గింపు కూడా తెలియని పరిస్థితి ఉంది. అధిక శాతం మందుల షాపుల్లో బిల్లులు ఇవ్వడం లేదు. దీంతో జిఎస్టి తగ్గింపు వర్తింపు ఉన్నదా? లేదా? అన్నది కూడా అయోమయంగా మారింది. వినియోగదారుడికి తెలియడం లేదు.

**ధరల నియంత్రణపై దృష్టి సారించాలి :** జీఎస్టీ తగ్గింపు అమల్లోకి రాకముందు ధరలు అవే... తగ్గింపు అమల్లోకి వచ్చాక అవే ధరలకే అమ్ముతున్నారు... వ్యాపార సంస్థలు పన్నుల్లో తేడాలను అక్రమంగా సొమ్ము చేసుకోకుండా జీఎస్టీ కౌన్సిల్ కింద నేషనల్ యాంటీ ప్రాఫిటరింగ్ అథారిటీ (ఎన్ఏఏ) అనే సంస్థ పని చేస్తుంది. అవసరమైతే నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధిస్తుంది. కానీ ఇప్పుడు ఆ అథారిటీ ప్రభావం కనిపించడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ధరలు తగ్గించని వ్యాపారులపై ఫిర్యాదు కోసం సరైన వేదికను అందుబాటులోకి తేలేదనే వినియోగదారులు వాపోతున్నారు.

# అనంతలో రెచ్చిపోతున్న బియ్యం మాఫియా డాన్లు!!

▸▸ మొదటి పేజీ తరువాయి

బియ్యం కొనుగోలు చేసి, ఆ బియ్యాన్ని సన్నరైస్‌గా, పాలేషింగు, చేసి ప్రతిరోజు ఐచర్ వాహనాల్లో చెన్నై కొత్తబల్లకు రవాణా చేస్తూ అక్కడ నుంచి బెంగళూరు చెన్నై నగరాలకు అక్రమ రవాణా చేస్తున్నారు. ఈ తంతు ఎన్నో సంవత్సరాలుగా చేస్తున్నప్పటికీ వారిని ఆపే నాథుడే లేడని వినికిడి. అనంతపురం నగరంలో ప్రధానంగా రేషన్ షాపులలోనే వీరి కొనుగోలు చేసిన బియ్యాన్ని స్టాక్ పాయింట్ల వద్ద పెట్టి అటు నుంచి అటే ఆటోలలో బియ్యం పాలేషింగ్ చేసే మిషన్ల వద్దకు తరలిస్తూ, పాలిష్ చేసి అక్రమ రవాణా చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు వీరిపై దృష్టి పెట్టి పేదలకు అందాల్సిన బియ్యాన్ని అక్రమ రవాణా కాకుండా చూడాలని నగర ప్రజలు విజ్ఞప్తి చేస్తున్న పరిస్థితి.

# ఉపాధి హామీ పథకం కింద అభివృద్ధి పనులపై గ్రామసభ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో సర్పంచ్ డబ్బర మౌనిక అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడమైనది. ఈ గ్రామ సభలో అధికారులు పాల్గొని గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు పైన జిపిడిపి, ఉపాధి హామీ పథకం 2026-2027 కీ సంబంధించిన ప్లాన్ తదితర విషయాలు పైన గ్రామ ప్రజలతో చర్చించి, ఆమోదించడమైనది. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ ఏపీవో మురళీకృష్ణ , టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శి వర్ల శంకర్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు డబ్బర వెంకట్ నాయుడు, సీనియర్ నాయకులు రాధా కృష్ణ, జయరాం డబ్బర వెంకటేష్, గ్రామ సచివాలయం సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వివాదాస్పదంగా మారిన సి అండ్ ఐజీ మిషన్ చర్చి డీకెన్ కమిటీ ఎన్నిక



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని దాదాపు 90 సంవత్సరాల క్రితం కంబదూరు గ్రామంలో సి అండ్ ఐజీ మిషన్ చర్చి నెలకొల్పబడినది. అప్పటి నుండి ఇప్పటి వరకు ఎలాంటి వివాదాలు జరగలేదు. అయితే ఇప్పుడు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే డీకెన్ బోర్డు ఎన్నిక వివాదాస్పంగా మారి పోయినాయి. డీకెన్ బోర్డు లో సెక్రటరీ పదవికి యవ్వనస్థులు మరియు గతంలో పనిచేసిన వారు ఇద్దరు పోటీ పడటం వలన వివాదానికి దారి తీసింది. ఈ విషయంలో ఇరు వర్గాలు ఘర్షణకు దిగి పోలీస్ స్టేషన్ కు వెళ్లడం జరిగింది. అక్కడ పోలీస్ స్టేషన్ లోసబ్ ఇన్స్పెక్టర్ మీ చర్చి చైర్మన్ ని పిలిపించుకొని సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పడం జరిగింది. అయితే ఒక వర్గం వారు పోలీస్ స్టేషన్ లోనే మినిట్స్ బుక్ నందు డీకెన్ ను వ్రాసి వచ్చిన సభ్యుల చేత సంతకాలు తీసుకోవడం జరిగింది. అయితే మరో వర్గం వారు మేము లేకుండా మరియు చర్చిలో జరగవలసిన ఈ ఎన్నిక మరియు సంతకాలు ఎలా తీసుకున్నారు అని అడిగి తెలుసుకున్నారు. కానీ దాన పై స్పందన రావడంలేదని జరిగిన ఈ విషయం అంతా బెంగళూరులో ఉన్న సి అండ్ ఐజీ మిషన్ చైర్మన్ దృష్టికి వెళ్లడం జరిగింది. దీని విషయమై వచ్చే ఆదివారం నేను మా డైరెక్టర్స్ వచ్చి అందరికి ఆమోదయోగ్యమైన వ్యక్తి ని సెక్రటరి గా నియమించి వెళ్లుతాము అని అంతా వరకు ఎవరు ఎలాంటి నిర్ణయం తీసుకొని కూడదని చెప్పడం జరిగినది. ఈ విషయం అంతా మా పత్రిక రిపోర్టర్ దగ్గర సి అండ్ ఐజీ మిషన్ చర్చి సంఘ సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వివాదాస్పద మారిన సభ్యులను ఏకధాటిపై తీసుకో రావడానికి చైర్మన్ త్యాగరాజు ఆదివారం వస్తున్నట్లు సంఘ సభ్యులు పేర్కొన్నారు.

# ఐసిడిఎస్ ప్రాజెక్ట్ 50సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు వేడుకలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్పలోని స్థానిక అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో జిల్లా టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున ముఖ్య అతిథిగా పాల్గొనగా కార్యక్రమం నిర్వహించారు ముందుగా అంగన్వాడి కార్యకర్తలు ఆయాల ఆధ్వర్యంలో నాయకులు అధికారులు కేక్ కట్ చేసి అనంతరం మాట్లాడుతూ ఐసిడిఎస్ 1975లో ప్రారంభించడం జరిగిందని ఈ ప్రాజెక్టు 50 సంవత్సరాల పూర్తి అయినందుకు ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# భైరసముద్రంలో భూ రీ సర్వే పనులు ప్రారంభం



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని భైరసముద్రం గ్రామంలో శుక్రవారం తహసీల్దార్ సుమతి, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ కుళ్లాయప్ప ఆధ్వర్యంలో రీ సర్వే పనుల నిమిత్తం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, రిసర్వే డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ ఈ గ్రామంలో దాదాపు 7000ఎకరాలు రీ సర్వే చేయగల భూమి ఉంది. రీ సర్వే పనులు శనివారం నుంచే ప్రారంభం అవుతాయి. రెండు టీం లు సర్వేయర్ లు అందుబాటులో ఉంటారు. రీ సర్వే చేయడానికి ముందు ప్రతి రైతుకు కూడా నోటీసుల రూపంలో రీ సర్వే సమాచారాన్ని అందజేస్తామని, రైతులు కూడా తమ పొలాలలో గట్లను చూపించి సర్వే సిబ్బందికి సహకరించాలని, రెవిన్యూ సమస్యలు గల రైతులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని భవిష్యత్తులో ఎలాంటి రెవెన్యూ సమస్యలు లేకుండా ఉండాలని తెలియజేశారు. ఈ రీ సర్వే పనులు ఎప్పటికప్పుడు ఉన్నత అధికారుల పర్యవేక్షణలో జరుగుతుందని, ఇటువంటి అవినీతి, ఆరోపణల ఆస్కారం లేకుండా పగడ్బందీగా పనులు నిర్వహిస్తామని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, వీఆర్వో నాగరాజు, సర్వేయర్ ప్రతాప్, వీఆర్ఏలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో పిల్లలకు మెరుగైన విద్యా బోధన

**హెచ్ఎం బి వెంకటేశులు**



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని, తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని హెచ్ఎం బి వెంకటేశులు తెలిపారు. మండలంలోని చాబాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హాజరు శాతం పెంచేందుకు హెచ్.ఎం.బి. వెంకటేశులు శుక్రవారం చర్యలు చేపట్టారు. ఉపాధ్యాయులు ఏ రాజేష్ తో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించారు. తమ పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పించాలని అవగాహన కల్పించారు. ప్రభుత్వం విద్యా బోధనలతో పాటు విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు గుర్తు చేశారు. పిల్లలకు నాణ్యమైన భోజనంతో పాటు పాఠ్య పుస్తకాలు సైతం ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. యూనిఫామ్, బూట్లు, ఎంతమంది ప్రభుత్వ బడుల్లో ఉంటే అంతమందికి తల్లికి వందనం కింద రూ.13వేలు తమ తల్లుల ఖాతాకు జమ చేస్తున్నట్లు చెప్పారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడుల్లో బోధన ఉంటుందని తెలిపారు. పిల్లల విద్యా స్థాయి వివరాలను వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. ఉపాధ్యాయుల ఇంటింటి సందర్శనపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## నేడు ఆటో డ్రైవర్ సేవ పథకానికి శ్రీకారం

### ఇన్చార్జ్ ఎంపీడీవో శంకర్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్స్ క్యాబ్ లైసెన్స్ కలిగిన వాహన యజమానులకు ప్రభుత్వం ఆటో డ్రైవర్ సేవ పథకంలో భాగంగా నేడు రూ.15వేల నగదు జమ చేయనున్నట్లు ఇన్చార్జ్ ఎంపీడీవో శంకర్ తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభిస్తున్నట్లు ఇన్చార్జ్ ఎంపీడీవో తెలిపారు. పట్టణంలో ఉదయం 10గంటలకు లబ్ధి పొందిన ఆటో డ్రైవర్లు ఆటోలతో పట్టణంలో భారీ ప్రదర్శన చేపట్టనున్నట్లు వెల్లడించారు. నేడు జరిగే ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమానికి ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన పులుపునిచ్చారు.

## అంగరంగ వైభవంగా విజయదశమి వేడుకలు

**- అమ్మవారి వేషధారణలో ప్రత్యేక ఆకర్షణీయంగా చిన్నారి సాయి గగన - మహిషాసురుడిగా చరణ్ రాజు**



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురంలో వైభవంగా దసరా పండుగ శరన్నవరాత్రుల అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక పట్టణం నడిబొడ్డున గల ఐదు లాంతర్ల సర్కిల్ గాంధీ సర్కిల్ వద్ద శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ప్రాంగణము నందు దుర్గాదేవిని ప్రథమంగా ప్రతిష్టించి దసరా శరన్నవరాత్రుల మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయదశమి పండుగ పురస్కరించుకొని శ్రీ దుర్గా మాత దేవి వేషధారణలో ప్రత్యేక ఆకర్షణీగా పట్టణంలోని హస్నాబాద్ కు చెందిన చిన్నారి సాయి గగన అద్భుత ప్రదర్శనతో సాక్షాత్తు అమ్మవారు రూపంలో దర్శనమిచ్చారు. అలాగే మహిషాసురుడు రాక్షస వేషధారణలో ప్రత్యేక ఆకర్షణీగా చరణ్ రాజు అద్భుతంగా అలరించారు. శ్రీ దుర్గా మాత అమ్మవారు రాక్షసిని సంహరించే దృశ్యాలతో అలరించారు.

## సూపర్ జీఎస్టీ. సూపర్ సేవింగ్స్ పై రైతులకు అవగాహన..

### మండల వ్యవసాయ అధికారి శుభకర్.



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలం. మండల కేంద్రంలో వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీ రైతుల పనిముట్లు పై తగ్గింపు గురించి మండల స్థాయి రైతుల కు అవగాహన సదస్సు శుక్రవారం మండల వ్యవసాయ అధికారి శుభకర్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఏర్పాటుచేసిన, జీఎస్టీ సూపర్ సేవింగ్స్,మీద రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. వ్యవసాయ యంత్రాలపై జిఎస్టి12 శాతంనుండి5 శాతం,తగ్గింపువలన రైతుల జీవన ప్రమాణాలు మెరుగు ఆదాయం రెట్టింపు అవుతుందని తెలియజేశారు. ట్రాక్టర్లు పైగతంలో 12 శాతం ఉంటేఇప్పుడు5 శాతం తగ్గించడం జరిగింది, అలాగేడ్రిప్ ఇరిగేషన్ స్ప్రింగ్ క్లర్లు గతంలో12 శాతం దానిని 5 శాతం తగ్గించారు, వ్యవసాయ యంత్రాలు, ప్రతి రైతుకు కావలసిన వ్యవసాయ పనిముట్ల పైన జిఎస్టి తగ్గించడం జరిగింది. డ్రోన్లు, ఎరువుల ముడి సరుకు, ఐదు శాతం కు తగ్గించడం జరిగింది, ఇలా జిఎస్టి 2.0లో ఇలా కొత్త జీఎస్టీ వల్ల రైతుకు హెక్టారుకు 1800 ప్రయోజనం చేకూరుతుంది అని రైతు సోదరులకు తెలియజేశారు.





# బిల్లులపై రసాభాస

### మండల మీట్లో వైస్ ఎంపీపీ, సర్పంచుల వాగ్వివాదం

**పామిడి, రూరల్ మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీలలో చేపట్టిన పనుల బిల్లులకు నిధుల మంజూరుపై వైస్ ఎంపీపీ కాయల మహేష్, సర్పంచులు డీసీ ముత్యాలురెడ్డి, మూలి నాగేశ్వరరెడ్డి, వెంకటేష్ నాయక్ మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ మురళీమోహ రెడ్డి అధ్యక్షతన నిర్వహింఇన మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీడీఓ తేజోత్స్న, తహసీల్దార్ షర్మిల, డిప్యూటీ ఎంపీడీఓ అశ్వర్థమ నాయుడు హాజరయ్యా రు. ఏ నియోజకవర్గంలోని మండలాల్లో ఎన్నడూ లేని విధంగా ఈ మండలంలో ఈ ప్రభుత్వంలో గ్రామ పంచాయతీ పనుల బిల్లులు నిలిపివేశారంటూ సర్పంచుల మండల ఫోరం అధ్యక్షులు మూలి నాగేశ్వరరెడ్డి, డీసీ ముత్యాలరెడ్డి అధికారులను నిలదీశారు. పంచాయతీలలో ఎలాంటి తీర్మాణాలు చేయము.. అభివృద్ధి పనులు చేయ బోమని పలువురు సర్పంచులు ఏకీభవించారు. ఇందుకు బిల్లులు అయ్యేంత వరకూ ఏ పనులు చేయవద్దంటూ ఎంపీపీ మురళీమోహన్రెడ్డి సైతం సర్పం చుల కు వంతపాడారు. దీంతో వైస్ ఎంపీపీ కాయల మహేష్ కలుగజేసుకొని గత ప్రభుత్వంలోనూ తాను వైసీపీ ఎంపీటీసీగా ఉన్నప్పటికీ తన బిల్లులు నిలిపివేయ లేదా..? అని నిలదీశారు. సమస్యలపైనే మాట్లాడాలని పార్టీలను తీసుకురావద్దం టూ వాగ్వివాదానికి దిగారు. దీంతో సర్వసభ్య సమావేశం రసాభాసగా జరిగింది. అత్యవసర పనుల నిమిత్తం పంచాయతీలలోని నిధులను ఖర్చు చేయలేదని డిప్యూటీ ఎంపీడీఓ అశ్వర్థమ నాయుడు బదులివ్వ డంతో వాగ్వివాదం సర్దుమణిగిం ది. అనంతరం వివిధ శాఖాధికారులు తమశాఖ సమాచారంను వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఇదేమి వివక్ష...

### ఎంఎన్ఓ లలో రెగ్యులర్ వారికి నైట్ షిఫ్ట్ లేదు..

**మహిళ ఎఫ్ ఎన్ ఓ లకు మాత్రం నైట్ విధులు..**

**ఇదేమి వివక్ష అంటూ కిందిస్థాయి ఉద్యోగులలో తీవ్ర విమర్శలు**

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**

**పెత్తనం చాలా ఇస్తున్న అనధికారి..**

**నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించి వ్యవహారం**





**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించి వ్యవహారాన్ని కొనసాగిస్తున్నారంటూ కిందిస్థాయి ఉద్యోగులలో తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల కిందిస్థాయి ఉద్యోగులను చానిటరీ ఇన్స్పెక్టర్ భార్య బెదిరింపులకు పాల్పడిన ఘటనకు సంబంధించి నేటి దినపత్రిక సూర్య ప్రధాన అంశంగా కథనాన్ని ప్రచురించింది. దీనిపై స్పందించాల్సిన కనీస బాధ్యతను కూడా ఉన్నతాధికారులు చేయకపోవడం ఆమె వారికి చేతులు తడిపినందుకే ఇలాంటి దౌర్భాగ్యానికి వారు కూడా వత్తాసు పలుకుతున్నారంటూ తీవ్రంగా విమర్శిస్తు న్నారు. ఇటీవల కిందిస్థాయి ఉద్యోగులతో నిర్వహించిన సమావేశానికి ఆమెను కూడా హాజరు పరిచి నిబంధనలను పూర్తిగా వ్యతిరేకిస్తూ అధికార యంత్రాంగం చేస్తున్న తప్పిదాలను కిందిస్థాయి ఉద్యోగులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

**కిందిస్థాయి ఉద్యోగులలో ఎందుకు వివక్ష :** కిందిస్థాయి ఉద్యోగులలో రెగ్యులర్ మరియు ఆప్కాస్ కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఉన్నారు. సాధారణంగా క్రింది స్థాయి ఉద్యోగులు నిబంధనల ప్రకారం అన్ని విభాగాలలో పని చేయాల్సి ఉంటుంది. కానీ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఓ ఉన్నతాధికారిని కనుసన్నలలో కొందరి చెప్పు చేతలలో వ్యవహారాన్ని నడుపుతున్న నేపథ్యంలో సదరు వ్యక్తి భారీ ఎత్తున ప్రతినెల మామూళ్లకు పాల్పడి ఆయా విభాగాలకు వారిని కేటాయిస్తున్నారు. ఇందులో భాగంగా రెగ్యులర్ విధులు నిర్వహిస్తున్న ఎంఎన్ఓ లను కేవలం ఓపిలకు మాత్రమే కేటాయిస్తూ, అదేవిధంగా వారిని ఇప్పటివరకు నైట్ షిఫ్ట్ లకు వేయకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి నేపథ్యంలో ఎఫ్.ఎన్వోలుగా మహిళా ఉద్యోగులను మాత్రం నైట్ షిఫ్ట్ లను కేటాయించి వారితో విధులు చేయించుకుంటున్నారు. దీనిపై ఎందుకి వివక్ష అంటూ కిందిస్థాయి ఉద్యోగులు తీవ్రంగా ఉన్నతాధికారుల తీరును తప్పుపడుతున్నారు. అదేవిధంగా కనీస అర్హత లేని వారు కిందిస్థాయి ఉద్యోగులపై పెత్తనం చలాయిస్తున్న నేపథ్యంలో తమను అత్యంత దిగజారుడు వ్యవహారంతో చూస్తున్నారంటూ విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఆసుపత్రి ప్రాంగణంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న తంతు వల్ల తాము విధులు నిర్వహించలేని పరిస్థితి నెలకొని ఉందని వారు వాపోతున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్నతాధికారులుగా చలామణి అవుతున్న వారు పర్యవేక్షణ బాధ్యతలను తమ నుంచి తప్పుకున్నారంటూ దీనివల్ల కిందిస్థాయి ఉద్యోగులకు తీవ్ర అవస్థలు తప్పడం లేదంటూ వాపోతున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న దౌర్భాగ్యమైన పరిస్థితికి అక్కడి ఉన్నతాధికారుల వ్యవహారమే ప్రధాన కారణం అంటూ విమర్శిస్తున్నారు. అధికారులలో కిందిస్థాయి ఉద్యోగులు అంటే చిన్నచూపు కారణంగానే ఇలాంటి పరిస్థితి కొనసాగుతోందని.

వారు కావాలని సాధారణంగా ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం అందించాల్సిన విధంగా నిబంధనలను తీర్చిదిద్దారు కానీ ఇక్కడి అధికారులు మాత్రం కిందిస్థాయి ఉద్యోగులలో రెగ్యులర్ అంటే వారిని అందలం ఎక్కించి ఆప్కాస్ మరియు కాంట్రాక్టు ఉద్యోగులలో వివక్షలను చూపుతున్నారని విమర్శిస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ ను కలిసేందుకు వారు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

## అనంతపురం గుత్తి రోడ్ రాజేష్ పెట్రోల్ బంకులో దారుణం!

**వంద రూపాయలు పెట్రోల్ పట్టిస్తే 50 రూపాయలు కూడా పట్టకుండా బాధితులకి, గత ఐదు సంవత్సరాలుగా మోసం!!**

**ఐదు సంవత్సరాల నుంచి మోసపోయిన బాధితులు నేడు పెట్రోల్ బంక్ ముందు ఆందోళన పెట్రోల్ బంకు సీజ్ చేయాలని డిమాండ్!!**





**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని గుత్తి రోడ్ లో ఉన్న రాజేష్ పెట్రోల్ బంక్ లో, మోసాలు తారస్థాయికి చేరాయి. గత ఐదు సంవత్సరాలుగా పెట్రోల్ బంకులో 100 రూపాయలు పెట్రోల్ పట్టిస్తే 50 రూపాయలు కూడా పట్టకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నారంటూ బాధితులు ఆందోళనకు దిగారు. నిన్నటి దినం సుమన్ అనే బాధితుడు సాయంత్రం సమయంలో పెట్రోల్ బంకు లో పెట్రోల్, అయిపోవడంతో బండిని తోచుకుంటూ పెట్రోల్ బంకు తీసుకెళ్లాడు. పెట్రోల్ బంకు లో 100 రూపాయలు పెట్రోల్ కొట్టించాడు. అనుమానం వచ్చి పెట్రోల్ను అక్కడే బాటిల్ లో బయటకు తీశాడు. తీరా, పెట్రోల్ చూస్తే ఆఫ్ లీటర్ కూడా పెట్రోల్ రాకపోవడంతో, తీవ్ర అవేదన వ్యక్తం చేస్తూ ఆందోళన చేశాడు. అటుగా వెళ్తున్న వారు చూసి, తాము కూడా మోసపోయామని ఐదు సంవత్సరాలుగా తమకు అన్యాయం జరుగుతుందని, ఒకరినొకరు గుమి కూడారు, అలా సుమారు 500 మంది గుమి కూడారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన బాధితులు. అక్కడున్న మొక్కలను ధ్వంసం చేశారు. కచ్చితంగా సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. వన్టౌన్ సిఐ వెంకటేశ్వర్లు సంఘటన స్థలానికి చేరుకొని. బాధితులకు న్యాయం చేస్తానని చెప్పి పోలీస్ స్టేషన్కు వచ్చి కంప్లైంట్ చేయాలని వారితో ఫిర్యాదు తీసుకున్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేస్తామని హామీ ఇచ్చారు.

# మొక్కలు నాటుదాం పచ్చని పుట్టపర్తిని నిర్మిద్దాం.

## జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** వనం మనం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదాం– పచ్చని పుట్టపర్తిని నిర్మిద్దామని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అన్నారు. గురువారం సోషల్ ఫారెస్ట్ ఆధ్వర్యంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్ వద్ద వనం మనం కార్యక్రమంలో భాగంగా సహస్ర మొక్కల పంపిణీ/ మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో వనం మనం కార్యక్రమం చేపడుతున్నామని, జిల్లా అధికారులు మరియు ప్రభుత్వ సంస్థలు, ప్రజలు వారి పరిధిలో ఉన్నటువంటి ఖాళీ స్థలంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిందిగా తెలిపారు. తద్వారా జిల్లాలోని గ్రీన్ కవర్ ఫారెస్ట్ పాలసీ ప్రకారం 33% మాత్రమే కాకుండా జిల్లాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు




నాయుడు సూచనల మేరకు 50 శాతం గ్రీన్ కవర్ ను సాధించే దిశలో ఉండాలన్నారు. ఇందులో భాగంగా జిల్లా సామాజిక వనవిభాగం వారి సిబ్బందితో ప్రజలకి అవగాహన కల్పిస్తూ వారి వద్ద ఉన్న 15 లక్షల మొక్కలలో నీడ నిచ్చే మొక్కలు, పండ్లను ఇచ్చే మొక్కలు, ఔషధ మొక్కలు, దేవత వృక్షాలను కావలసిన చెట్లను సంబంధిత అధికారుల ద్వారా గాని, మీరు నేరుగా అయినా గాని, మీ యొక్క ఆధార్ కార్డులను మరియు వివరాలు అటవీ శాఖ నర్సరీ లో ఇచ్చి మొక్కలను పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో సోషల్ ఫారెస్ట్ డిఎఫ్ఓ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ లు మొక్కలు నాటారు.

# వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా డాక్టర్ బత్తల హరిప్రసాద్



**కదిరి, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నెంబర్ గా కదిరికి చెందిన డాక్టర్ బత్తల హరి ప్రసాద్ ను పార్టీ అధిష్టానం నియమించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బత్తల హరి ప్రసాద్ మాట్లాడుతూ తన నియామకానికి కృషిచేసిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పార్లమెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి నితిన్ రెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, పార్లమెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డి, కదిరి నియోజకవర్గం ఇంచార్జ మక్బూల్ అహ్మద్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు. మళ్లీ రాష్ట్రంలో వైఎస్ఆర్ సీపీ అధికారంలోకి రావడానికి, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి మళ్లీ సీఎం కావడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన ఎస్పీ సతీష్ కుమార్.



**లేపాక్షి మేజర్ న్యూస్ :** ప్రపంచ పర్యాటక క్షేత్రంగా పేరుగాంచిన లేపాక్షి వీరభద్రాలయాన్ని శ్రీ సత్య సాయి జిల్లా నూతన ఎస్పీ సతీష్ కుమార్ దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమార్లు ఎస్పీ సతీష్ కుమార్ దంపతులకు ఆలయ కార్య నిర్వహణ అధికారి నరసింహమూర్తి ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయ చరిత్రను తెలుసుకున్నారు. ఆలయంలోని శాసనాలు, చవితి వినాయకుడు, ఏడు పడగల నాగేంద్రుడు, అసంపూర్తి కళ్యాణ మండపం, లతా మంటపం, నాట్యమంటపంలోని శిల్పాలు, పైల వర్ణ చిత్రాలు, వేలాడే స్తంభం చరిత్రను తెలుసుకున్నారు. అనంతరం దుర్గాదేవి, వీరభద్ర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ ఆలయ మర్యాదలతో ఎస్పీ సతీష్ కుమార్ దంపతులను శాలువా, పూమాలలతో ఘనంగా సత్కరించారు. ఎస్పీ వెంట హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్, చిలమత్తూరు ఎస్సై మునీర్ అహ్మద్, పోలీసుసిబ్బంది ఉన్నారు.

# వన్యప్రాణుల సంరక్షణ పై అవగాహన కార్యక్రమం



**తలుపుల, మేజర్ న్యూస్:** మండలంలోని వేపమాని పేట, సంగటివారి పల్లి గ్రామాల పరిధిలో మీ ప్రజలకు శుక్రవారం అటవీ శాఖ అధికారులు వన్యప్రాణుల సంరక్షణ పై అవగాహన కల్పించారు. వన్యప్రాణుల వారోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమాలు ఈ నెల 2 నుంచి 8వ తేదీ వరకు మండల వ్యాప్తంగా అవగాహన కల్పించడం జరుగుతుందని ఎఫ్ఎస్ ఓ రామచంద్రారెడ్డి, ఎఫ్ బి ఓ నరసింహ మూర్తి, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం తెలిపారు. గ్రామాల ప్రజలు వన్యప్రాణులకు హాని తలపెట్ట వద్దని, వన్య ప్రాణులను హింసిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# జీఎస్టీ పై రైతులకు అవగాహన



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన జీఎస్టీ తగ్గుదలపై శుక్రవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి. రామనాయక్ శుక్రవారం నల్లమాడ మండలంలో పర్యటించి రైతులుకు అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా నే రైతులు వ్యవసాయ పనిముట్ల పై జీఎస్టీ తగ్గుదల చేయడం జరిగిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, అదే విధంగా డ్రోన్ ద్వారా నానో యూరియా వాడటం ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. ఈ విషయాన్ని రైతులకు ప్రయోగము ద్వారా నిర్వహించి చూపించారు. సేంద్రియ ఎరువులు ఎలా వాడాలని విషయాలు ప్రయోగాత్మకంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు సనాఉల్లా, మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ హక్, ఏఈఓ వెంకటరంగా చారి, ఎంపీఈవోలు . రాధాబాయి, నారాయణ స్వామి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన టిడిపి నాయకులు

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని 31వ వార్డులో ఉన్న శ్రీ శాంతినికేతన్ స్కూల్ పక్కన ఉన్న వీధిలో సిసి రోడ్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ పనులను 31 వ వార్డు టిడిపి సీనియర్ నాయకులు అహ్మద్ అలీ పరిశీలించారు. ఎన్నో ఏళ్లుగా మట్టి రోడ్డు పై నడుస్తున్న ఆ వీధి ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



దృష్టికి తీసుకెళ్లి సిసి రోడ్డు మంజూరు చేయించడం జరిగిందని, ఎమ్మెల్యే స్పందించి సిసి రోడ్ నిర్మాణానికి మున్సిపాలిటీ నిధులు మంజూరు చేయించారన్నారు. పనులు నాణ్యతగా జరిగేలా దగ్గరుండి పర్యవేక్షించి నట్లు ఆయన తెలిపారు. సందర్భంగా వీధి ప్రజల తరఫున ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

# నవరాత్రి ఉత్సవాలు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు : చైర్మన్ రమానందన్



**లేపాక్షి మేజర్ న్యూస్ :** లేపాక్షి ఆలయంలో 11 రోజులుగా నిర్వహించిన శరన్నవరాత్రి ఉత్సవాలు హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ సహాయ సహకారాలతో విజయవంతమైనట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, దసరా ఉత్సవాల్లో దుర్గాదేవి ప్రతిరోజూ ఒక అలంకారంలో దర్శనమిచ్చిందని పేర్కొన్నారు. ఆంధ్ర, కర్ణాటక తదితర ప్రాంతాల నుండి భక్తులు, పర్యాటకులు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ ఉత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ కార్య నిర్వహణాధికారి నరసింహమూర్తి, దేవాదాయ శాఖ సహాయకులు మల్లికార్జున, పురావస్తు శాఖ సహాయకులు రాము, ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమార్ లతోపాటు స్థానిక నాయకులు ఉత్సవాల విజయవంతానికి పూర్తి సహాయ, సహకారాలు అందించాలన్నారు. వారందరికీ లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ కృతజ్ఞతలు తెలిపారు. తాను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి అందరూ సహకరించి ఆలయంలో జరిగే ఉత్సవాల విజయవంతానికి కృషి చేశారని పేర్కొన్నారు.

# జిఎస్టి తగ్గింపు పై ప్రజలకు అవగాహన



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని మహ మ్మదాబాద్ పంచాయతీలో ఎంపీడీవో మునెప్ప, ఈ ఓఆర్డి రాజశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం జిఎస్టిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీడీవో మునెప్ప మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కుటమి ప్రభుత్వంప్రజల కోసం ప్రతి అడుగు"జీఎస్టీ 2.0 పారదర్శక భార త్, అభివృద్ధి ప్రజల శ్రేయస్సు కోసం, దేశ ఆర్థికాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న మరో చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలకు నేరుగా లాభం కలిగే విధంగా పన్నులు తగ్గించడం హర్షించ దగ్గ విషయమని తెలిపారు. ప్రజలకు అవసరమైన రోజువారీ సరుకులు అంటే ఆహార పదార్థాలు, పాలు, పప్పులు, గోధుమ, బియ్యం మొదలగు సరుకుల పై పన్ను పూర్తిగా తొలగించి అనగా పన్ను లేకుండా చేయడం ద్వారా ప్రజల కోసం,ప్రజల అభివృద్ధి కోసం పనిచేసే ప్రభుత్వం అని దేశ ప్రజలకు తెలియ జేశారు. మధ్య తరహా వస్తువులు అనగా కిచెన్ ఉపకరణాలు, విద్యుత్ పరికరాలు మొదలగు వస్తువులపై జీఎస్టీ 12శాతం నుంచి 5 శాతం కు తగ్గించడం జరిగింది. పన్ను వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుందని, దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరి లభిస్తుందని తేలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



**చిలమత్తూరు,మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఎన్టీఆర్ వైద్య సేవల జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఇందులో ఆసుపత్రికి రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఆపై సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. 10 4 వాహనాన్ని సైతం వారు పరిశీలించారు. ప్రస్తుతం వైద్యుల సమ్మె చేస్తున్న సందర్భంగా ఓపి సేవలు సక్రమంగా అమలయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని సిహెచ్ఓ జయచంద్ర కుమార్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు లీలావతి కవిత 104, 108 సిబ్బంది పాల్గొన్నారు.

# సూపర్ జిఎస్టి.. సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమం

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక ప్రధాన కూడలి నందు శుక్రవారం మండల వ్యవసాయ శాఖ అధికారి షాదాబ్, మండల తహశీల్దార్ బాబురావు ఆధ్వ ర్యంలో



రైతులకు జీఎస్టీ తగ్గింపు పై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడు తూ జిఎస్టి తగ్గింపులో భాగంగా ట్రాక్టర్ల పై ,ట్రాక్టర్ల టైర్లు, విడి భాగాలపైన, డ్రిప్ ఇరిగేషన్, వ్యవసాయ యంత్రాలపై బ్రాండ్లపై 12 రకాల బయో పెస్టిసైడ్లపై, పాల క్యాన్ లపై గతంలో జిఎస్టి బదులుగా ఐదు శాతం మాత్రమే జీఎస్టీ చెల్లించే విధంగా జిఎస్టి తగ్గించారని రైతులకు అనుకూలంగా ధరలు అందు బాటులోనికి వచ్చా యని రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల సోమశేఖర్ రెడ్డి, తూపల్లి సర్పంచ్ గజ్జల సిద్దార్థ్ రెడ్డి,వైస్ సర్పంచ్ లక్ష్మీన రసారెడ్డి, అక్రమ్ భాష, జీనులకుంట బావ, మాజీ కో ఆప్షన్ సికిం దర్, పలువురు నాయ కులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వాసవి మాత గ్రామోత్సవం



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** శరన్నవరాత్రులలో భాగంగా స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వివిధ దేవీ రూపాల దివ్యాలంకరణలతో భక్తు లకు దర్శన భాగ్యం కల్పించిన వాసవి కన్యకా పరమేశ్వరి ఉత్సవ విగ్రహానికి శుక్రవారం భక్తిశ్రద్ధలతో పట్టణంలో అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. సుగంధభరిత పుష్పాలతో, రంగుల దీపాలంకరణలతో ప్రత్యేక వాహనంపై ఏర్పాటు చేసిన గద్దెపై కొలువైన వాసవి అమ్మవారిని మేళ తాళాలు, భక్తి నినా దాలు, కోలాటాలు, చెక్కభజనల బృందాల ప్రదర్శనలతో పురవీధులలో ఊరేగిం చారు. వందలాదిగా తరలిరాగా, అమ్మ వారికి జయ జయ నినాదాలు పలికారు. ప్రతి ఇంటి ముంగట గృహస్తులు అమ్మ వారికి హారతులు పట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి సందర్భంగా స్థానిక ఆర్యవైశ్యులు తమ దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేసి ఉదయం నుండి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమాలు అభిషేకాలలో పాల్గొ న్నారు.

# రౌడీ షీటర్లు మారాలి..నేరాలకు స్వస్తి పలకాలి

**ధర్మవరం డీఎస్పీ హేమంత్ కుమార్ హెచ్చరిక**
**సైబర్ నేరాలు, భూతగాదాలపై తాడిమర్రి గ్రామ సభలో ప్రజలకు అవగాహన.**



**తాడిమర్రి ,మేజర్ న్యూస్ :** నేర ప్రవృత్తికి స్వస్తి పలికి, సత్ప్రవర్తనతో నడుచుకోవాలని ధర్మవరం డీఎస్పీ శ్రీ హేమంత్ కుమార్ రౌడీ షీటర్లను గట్టిగా హెచ్చరించారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, బుధవారం రాత్రి స్థానిక పీర్ల చావిడి వద్ద సైబర్ క్రైమ్, భూతగాదాలు, మహిళలు–చిన్నారులపై జరిగే నేరాలు వంటి వాటిపై స్థానిక గ్రామ సభ నిర్వహించారు. రౌడీ షీటర్లకు కఠిన హెచ్చరిక గ్రామ సభలో డీఎస్పీ హేమంత్ కుమార్ మాట్లాడుతూ, రౌడీ షీటర్ల కదలికలపై పోలీసులు ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఉంచుతారని స్పష్టం చేశారు. ఎక్కడైనా ఎవరైనా గొడవలు సృష్టించాలని చూస్తే లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. "నేరాల వైపు దృష్టి సారించకుండా, సత్ప్రవర్తనతో మెలగడం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలని" ఆయన రౌడీ షీటర్లకు సూచించారు. సైబర్ క్రైమ్, నేరాల నియంత్రణపై అవగాహన ప్రజలకు నేరాల నియంత్రణ కోసం పోలీసులు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను డీఎస్పీ వివరించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు భూతగాదాలకు సంబంధించిన చట్టపరమైన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రజలు తమ గ్రామాలు, పరిసరాల్లో ఎక్కడైనా సమస్యలు ఉన్నా, లేదా అపరిచిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని డీఎస్పీ కోరారు. ప్రజల సహకారం ఉంటేనే నేరాలను సమర్థవంతంగా నియంత్రించగలమని ఆయన తెలిపారు. ఈ గ్రామ సభలో స్థానిక సీఐ శ్యాం రావు , ఎస్ఐ ఆనంద్ శేఖర్ ,పోలీస్ సిబ్బంది అక్బర్ , నగేష్ , విష్ణు తో పాటు గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో విజయ దశమి వేడుకలు

**జర్నలిస్టులకు నూతన వస్త్రాలు, మిఠాయిలు పంపిణీ**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి యస్ సవితమ్మ ఆశిస్సులతో గోరంట్ల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, నిత్యశ్రీ జ్యువెలరీ షాప్ యజమాని నిమ్మల శ్రీధర్ వారి దుకాణంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో భాగంగా గోరంట్ల మండల ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, నూతన వస్త్రాలు మరియు స్వీట్ బాక్స్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, రాష్ట్ర హస్తకళ డైరెక్టర్ సోమశేఖర్, సర్పంచ్ సరోజ నాగేనాయక్, మాజీ సర్పంచ్ నరేష్, ఉత్తమ రెడ్డి, మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ అజ్మతుల్లా, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, జయరామ్, సింగల్ విండో చైర్ పర్సన్ రవి మోహన్, డైరెక్టర్ నబి రసూల్, కలీమ్ ఖాన్, బీజేపీ మండల కన్వీనర్ బోయ లక్ష్మీ నారాయణ, జనసేన మండల కన్వీనర్ సంతోష్, మాజీ మెంబర్ శ్రీనివాసులు, కురబ మహేంద్ర, గంగం పల్లి సుబహాన్, మల్లికార్జున, మరెడ్డి పల్లి నరసింహప్ప మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దేవాంగం శ్రీనివాసులు, కురుమాల నరేంద్ర, శ్రీకాంత్, మామిడి కాయలహరి, ఆది, బండా మహేష్, గద్దం ప్రభాకర్, ప్రతాప్ నాయుడు, డీలర్ మల్లేష్, రమేష్, కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## నేడు ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర పథకం

**- ఒక్కో ఆటో డ్రైవర్ కు రూ.15000 పంపిణీ**
**- ముఖ్యఅతిథిగా హాజరవుతున్న పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రకటించిన వాహన మిత్ర పథకాన్ని శనివారం రాష్ట్రవ్యాప్తంగా అమలు కానుంది. ఇందులో భాగంగా ప్రతి ఆటో ఓనర్ కు రూ. 15 వేల రూపాయలు వారి అకౌంట్లో వేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గంలో వాహన మిత్ర కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాలశ్రీరామ్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ పథకాన్ని లాంచనంగా ప్రారంభించనున్నారు. శనివారం ఉదయం 9:00 గంటలకు ధర్మవరం పట్టణం మార్కెట్ యార్డులో గల ఆర్టీవో కార్యాలయం వేదిక కానుంది. కావున ధర్మవరం నియోజకవర్గంలో గల ఆటో ఓనర్లు మరియు ఆటో డ్రైవర్లు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ విధిగా హాజరై కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని టిడిపి నాయకులు కోరారు.

## ఉమర్ ఖాన్‌ను ఘనంగా సన్మానించిన జామియా మసీద్ కమిటీ సభ్యులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల తెలుగుదేశం పార్టీ మైనార్టీ యువ నాయకుడు ఉమర్ ఖాన్ ను పట్టణం లోని జామియా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. కమిటీ సభ్యులు అలాగే మైనార్టీ ప్రముఖులు అయన నివాసానికి వెళ్లి అక్కడ ప్రత్యేక దువా ప్రార్ధనలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయను పూలమాలతో శాలువాతో ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా మిలిటరీ ఫక్రుద్దీన్ ఉమర్ ఖాన్ వయసు చిన్నది అయినా సమాజ సేవ పెద్ద పనులు చేసాడని కరోనా లో ధైర్యంగా బాధితులకు అండగా నిలిచాడని ప్రజల కోసం హెల్త్ క్యాంపులు నిర్వహించడం వంటి అనేక సేవ కార్యక్రమలు చెప్పడం జరిగిందని సేవ కార్యక్రమంలో భాగంగా అడిగిన వెంటనే ముస్లిం స్మశాన వాటికలోని కంపచెట్లను తొలగించి ఇబ్బందులు తొలగించడం జరిగిందన్నారు. అందుకు కృతజ్ఞతలు గా ముస్లిం లు ఆయన్ను సన్మానిస్తున్నామని భవిష్యత్ ప్రజలకు మరిన్ని సేవలు చేయాలనీ ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సైపుల్లా, సుభాహన్, జిక్రియ నాసిర్, జియాల్లాతో పాటు ఇతరులు పాల్గొన్నారు.

## మారెమ్మ దేవాలయంలో అన్నదానం

**నూతన బోర్ బావి ఏర్పాటు.. అశ్వార్థరెడ్డి హామీ**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** దసరా పండుగ పురస్కరించుకొని గోరంట్ల పంచాయతీ పరిధిలోని గుమ్మయగారి పల్లిలోని శ్రీ మారెమ్మ దేవాలయంలో మలసముద్రం సర్పంచ్ సువర్ణ అశ్వార్థరెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దసరా విజయదశమి పండుగ ఆలయం జరిగిన సందర్భంగా ప్రత్యేక పూజలలో మలసముద్రం పంచాయితీ సర్పంచ్ సువర్ణ అశ్వర్థరెడ్డి పాల్గొని అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అనాథ ఆశ్రమానికి తన సొంత నిధులతో నీటి బోరును వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉదుగూరు గ్రామం ప్రధాన రోడ్డులో ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఘటన స్థానంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సింగల్ విండో అధ్యక్షులు గణేష్ మాజీ జడ్పిటిసి కే నరసింహ మూర్తి పరిశీలించారు. అనంతరం స్థానికులు తెలిపిన వివరాల మేరకు కాచికుంట గ్రామానికి చెందిన హనుమంతరాయప్ప తన పొలంలో కూలీలకు భోజనాలు తెచ్చేందుకు అమరాపురానికి తన ద్విచక్ర వాహనంలో వచ్చి తీసుకుని తిరుగు ప్రయాణంలో ఉదుగూరులోని ప్రధాన రోడ్డులోవెళ్తుండగా కాచిగుంట గ్రామం వైపు నుంచి వచ్చిన కర్ణాటక ప్రాంతానికి చెందిన బులెరా గూడ్స్ వాహనం హనుమంతరాయప్పను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలియజేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ ఇషాక్ బాషా సంఘటన స్థలాన్ని సందర్శించినారు. మృతుడి బంధువుల రోదన చూపరుల హృదయాలను కలచివేసింది. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మడకశిరకు తరలించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

## క్లాప్ మిత్రులకు దుస్తులు పంపిణీ

**అగలి మేజర్ న్యూస్:**అగలి పంచాయతీ సచివాలయంలో పనిచేస్తున్న క్లాప్ మిత్రులకు విజయదశమి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు రామాపురం గ్రామానికి చెందిన రామకృష్ణప్ప, భాస్కర్లు 5 మంది క్లాప్ మిత్రులకు కొత్త దుస్తులతోపాటు,స్వీట్ బాక్స్ ల ను పంపిణీ చేశారు.అగలి మెయిన్ బజార్లో రోజు రోడ్డుపై పడిన చెత్తాచెదారాన్ని చికెన్, మటన్ వ్యర్థాలు,డ్రైనేజీ కాలువలను శుభ్రం చేస్తూ ట్రాక్టర్ లో నింపుకొని ఊరి బయట డంపింగ్ యార్డ్ కు వేస్తున్నారని వీరందరూ నిరుపేదలు కావడంతో, వీరి కుటుంబాలను ఆదుకోవాలనే సదుద్దేశంతో తెలుగుదేశం నాయకులు ముందుకు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రామాపురం తెదేపా నాయకులు రామకృష్ణప్ప,భాస్కర్, షౌకత్ అలీ ఖాన్,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములు, ఈ ఓ ఆర్ డి పద్మ,సెక్రెటరీ రంగనాథ్ పాల్గొన్నారు.



## గంగమ్మకు ప్రత్యేక పూజలు



**రామగిరి మేజర్ న్యూస్:** దేవి నవరాత్రుల సందర్భంగా గత పది రోజుల నుంచి మండలంలోని అన్ని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శుక్రవారం మండల కేంద్రంలో ఉన్న గంగమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ వారిని ప్రత్యేకంగా అలంకరించి వివిధ పుష్పాలతో కుంకుమార్చన గావించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి ముత్యాలప్ప అమ్మవారికి భక్తిశ్రద్ధలతో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

## సొంత నిర్ణయాల వద్దు..పోలీసులకు ఫిర్యాదు చేస్తే సమస్యలు పరిష్కరిస్తారు

**-కదిరి డిఎస్పి-కోటపల్లిలో పోలీసులు అవగాహన కార్యక్రమం**



**తనకల్లు, మేజర్ న్యూస్ :**ఏమైనా సమస్యలు ఎదురైతే సొంతంగా నిర్ణయాలు తీసుకోకుండా పోలీసులకు ఫిర్యాదు చేస్తే తక్షణం స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి కదిరి డీఎస్పీ శివనారాయణ స్వామి, తనకల్లు ఎస్సై గోపి, పోలీసు సిబ్బందితో కలిసి మండల పరిధిలోని కోటపల్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి రోడ్డు భద్రత, శక్తి యాప్ వినియోగం, మహి ళలు..బాలికలపై అఘాయిత్యాల నివారణ, సైబర్ మోసాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం మబ్బువారిపల్లి క్రాస్ వద్ద, కొక్కంటి క్రాస్, అమడగూరు రహదారిపై ఎస్సై గోపి వాహన తనిఖీలు చేపట్టి ట్రాఫిక్ నిబం ధనలు ఉల్లంఘించిన వాహనదారులపై జరిమానా (ఈచలాన్లు) విధించి వాహనదారులకు హెల్మెట్ ప్రాముఖ్యత, రోడ్డు భద్రతా నియ మాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్ర మంలో పోలీసులు పాల్గొన్నారు.

# తాడిమర్రిలో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్'పై రైతులకు అవగాహన

**వ్యవసాయ పరికరాలు, ఎరువులపై తగ్గిన జీఎస్టీ ప్రయోజనాలు వివరించిన అధికారులు**



**తాడిమర్రి ,మేజర్ న్యూస్ :** మండల వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం "సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్" అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగ ఉత్పత్తులు, పరికరాలపై తగ్గించిన జీఎస్టీ రేట్ల వల్ల రైతులకు కలిగే ఆర్థిక ప్రయోజనాలను వివరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట రంగ రావు , తాసిల్దార్ బాస్కర్ రెడ్డి , మండల విద్యాధికారి కృష్ణ మోహన్ , ఏపివో అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఏవో శేఖర్ నాయక్ రైతులకు బారి అదా మాట్లాడుతూ, జీఎస్టీ సంస్కరణల కారణంగా ఎరువులు, పురుగుమందులు, సూక్ష్మపోషకాలు, బయో-పెస్టిసైడ్స్‌పై గతంలో ఉన్న 12 శాతం పన్నును 5 శాతానికి తగ్గించినట్లు తెలిపారు. అలాగే, ట్రాక్టర్ల విడిభాగాలపై పన్నును 18 శాతం నుండి 5 శాతానికి తగ్గించడం జరిగిందన్నారు.ఈ తగ్గింపుల వలన రైతులకు పెట్టుబడి వ్యయం గణనీయంగా తగ్గి, వారి కొనుగోలు శక్తి పెరుగుతుందని, తద్వారా రైతులకు వేలల్లో ఆదా అవుతుందని అధికారులు వివరించారు. ఈ ప్రయోజనాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవగాహనలో భాగంగా, రైతులకు నూతన వ్యవసాయ పనిముట్లు, యంత్రాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. తగ్గిన జీఎస్టీ రేట్లతో వాటి కొత్త ధరలను పోల్చి చూపే పోస్టర్లు, కరపత్రాలను పంపిణీ చేశారు. మండల కేంద్రంలో ట్రాక్టర్ ర్యాలీ కూడా నిర్వహించారు. రైతులు స్వయంగా ట్రాక్టర్లు నడుపుతూ, తగ్గించిన పన్నుల ప్రయోజనాలను చాటిచెప్పారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకట రంగ రావు మాట్లాడుతూ, "రైతులకు ఆర్థిక భారం తగ్గించడం ద్వారా వారిని ఆదుకోవాలనే లక్ష్యంతోనే ఈ సంస్కరణలు చేపట్టడం జరిగింది. ఈ 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పథకం యొక్క సందేశం ప్రతి రైతు పొలానికి చేరేలా చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ముంటి మడుగు హర్ష వర్ధన్ , పాపా నాయుడు , పక్కిరిగాళ్ళ గణేష్ మురళి గౌడ్ , బ్రహ్మదేవర నాగభూషణ , కొండ కింద రవి ,బాస్కర్ నాయుడు వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

## జమాని పల్లి గ్రామంలో దసరా ఉత్సవాల్లో భాగంగా గ్రామదేవత ఉత్సవ విగ్రహం ఊరేగింపు..



**మడకశిర రూరల్ న్యూస్:**సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలో గల జిమాని పల్లి గ్రామంలో దసరా పండుగ సందర్భంగా గ్రామంలోని నిడిమామిడమ్మ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఆలయంలో పూజలు భక్తి పాటలతో భజనలు పలు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి మూలవిరాట్ విగ్రహాన్ని మేళ తాళాలతో గ్రామ పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు.అనంతరం అక్కడికి విచ్చేసిన భక్తాదులకు ఫలం పుష్పం ప్రసాదాలు, అందజేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానిక గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు ఎం.హెచ్ ఇనాయతుల్లా ఆధ్వర్యంలో హిందూపురం పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు ఎంహెచ్ ఇనాయ తుల్లా మాట్లాడుతూ భారత జాతిపిత మహాత్మా గాంధీ భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హిందూపురం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యంత కిఫాయతు ల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాష్టమి రోజున రాజరాజేశ్వరి దేవి అలంకారంలో దుర్గాదేవి....



**లేపాక్షి మేజర్ న్యూస్ :** ప్రపంచంలోనే పేరొందిన లేపాక్షి వీరభద్రాలయంలో వెలసిన దుర్గాదేవి భక్తులకు రాజరాజేశ్వరి దేవిగా దర్శనమిచ్చింది. ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమారులు దుర్గాదేవి వీరభద్ర స్వాములకు అభిషేక అర్చనలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. దుర్గాదేవిని రాజరాజేశ్వరి అలంకారంలో తీర్చిదిద్దారు. దుర్గాదేవికి కుంకుమార్చన పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి పూజా కార్యక్రమం జరిగింది. పూజా కార్యక్రమంలో చైర్మన్ రమానందన్, రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ జయప్ప, ఎమ్మెల్యే పి ఏ బాలాజీ, మండల టిడిపి కన్వీనర్ అభిలాష్, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్,ఎంపీటీసీ లలితమ్మ, బిజెపి కన్వీనర్ నరసింహమూర్తి, టిడిపి నాయకులు సిరివరం క్రిష్టప్ప, మారుతీ ప్రసాద్, చంద్రశేఖర్ గౌడ్, శివ శంకర్, అంగన్వాడి సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటలక్ష్మి, రమేష్, డైరీ శ్రీ రామప్ప, బయన్నపల్లి రవి లతోపాటు అధిక సంఖ్యలో కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర టూరిజం రాష్ట్ర డైరెక్టర్ జయప్ప దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం....



**లేపాక్షి మేజర్ న్యూస్ :** లేపాక్షి ఆలయంలో శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా దసరా రోజున రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప, ఎంపీటీసీ లలితమ్మ జయప్ప ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది. దుర్గా దేవికి మహా మంగళ హారతి ఇచ్చిన అనంతరం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్ తదితరులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దుర్గాదేవి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం జరిగింది. ప్రతి ఏటా దసరా రోజున తాను అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈడిగ జయప్ప తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఆర్థిక రంగ పురోభివృద్ధికి కేంద్రం చేయూత

**ఎంపీపీ ఆదినారాయణ యాదవ్**



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** పట్టణాల కు దీటుగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, గ్రామీణ ఆర్థిక రంగ పురోభివృద్ధి, ఉపాధి కల్పనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తున్నాయని శుక్రవారం మండల పరిధిలోని ముక్తాపురం గ్రామ సచివాలయంలో నిర్వహించిన గ్రామ సభలో ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉందని వ్యవసాయ రంగం అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యమని భావించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తున్నారన్నారు. వ్యవసాయ పనులు అనంతరం సన్న చిన్న కారు రైతులు, వ్యవసాయ కూలీలు ఉపాధి నిమిత్తం వలసలు వెళ్లకుండా స్థానికంగా జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించడం జరుగుతుందని, అందులో భాగంగా 2025 -26 ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామాల్లో చేపట్టాల్సిన జాతీయ ఉపాధి హామీ పనులను ప్రజా అభిప్రాయం మేరకు రూపొందించ డానికి ప్రతి పంచాయతీ లోనూ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టే పనుల ద్వారా గ్రామాల్లో శాశ్వత అభివృద్ధి, రైతాంగానికి అవసరమైన పండ్ల తోటలు పెంపకం, కందకాల నిర్మాణం, రహదారు ఏర్పాటు, పూడికతీత పనులు, జంగిల్ క్లియరెన్స్, మొక్కల పెంపకం, కాలువల ఏర్పాటు, గ్రామ వికాసానికి అవసర మైన పనులకు ప్రాధా న్యత ఇవ్వడం, ఎటు వంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా ప్రతి వ్యవసాయ కూలీ కి పనులు కల్పించడానికి చర్యలు చేపట్టడం జరిగిందని ప్రజలు అధికారులు సమన్వయంతో ఉపాధి హామీ పథకం పనులు జరిగేలా చేయూతనివ్వాల న్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన జీఎస్టి స్లాబుల కారణంగా వ్యవసా య రంగానికి అవసరమైన, విత్తనాలు, ఎరువులు, ట్రాక్టర్లు, యంత్ర పరికరాలు, స్ప్రేయర్, కిసాన్ డ్రోన్స్ ధరలు తగ్గి రైతాంగానికి ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి దివాకర్, ఏపో రవీంద్ర, సర్పంచ్ హరి, ఏపీవో గోపాల్, పలువురు గ్రామస్తులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అగలి విద్యుత్ సబ్ స్టేషన్ లో ఆయుధ పూజ



**అగళి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన అగలి విద్యుత్ సబ్ స్టేషన్ లో విజయదశమి సందర్భంగా ఘనంగా ఆయుధ పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ స్టేషన్ లోని ట్రాన్సఫా ర్మర్ లను, విద్యుత్ కార్యాలయాన్ని మామిడి ఆకుల తోరణాలతోను, రంగురంగుల పూలతోను విద్యుత్ సిబ్బంది అలంకరించారు. పురోహితులు లైన్మెన్ చంద్రశేఖర్ స్వామీజీలు వేదమంత్రోచ్ఛారణల ను చదివి వినిపిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బందికి లైన్మెన్ నరసింహమూర్తి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో లైన్ మాన్లు నరసింహమూర్తి, ఉమాపతి, చంద్రశేఖర్,తిప్పేస్వామి వెంకటేష్,మహేష్,నవీన, చంద్ర,కృష్ణ, తిప్పే స్వామి, వాచ్ మెన్లు శివకుమార్,నాగరాజు, ఆపరేటర్లు మారుతి, లక్ష్మీ రామా నాయక్,మంజునాథ, గిరీష,బిల్లింగ్ చంద్ర, సీనప్ప తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయానికి చేరిన చోరీ అయిన బియ్యం బస్తాలు



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామివారి సన్నిధానంలో గత వారం క్రితం సెప్టెంబర్ 24వ తేదీ బుధవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు ఆలయ గర్భాలయంలో రెండు బియ్యం ప్యాకెట్లు, సామాగ్రి అపహరించిన విషయం తెలిసిందే. అయితే అక్టోబర్ 1న (బుధవారం) రాత్రి చోరీ చేసిన రెండు బియ్యం ప్యాకెట్లు సామాగ్రి తిరిగి ఆలయ ప్రాంగణంలో స్వామివారి రథం వద్ద పెట్టి వెళ్ళారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామి తెలిపారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై మల్లికార్జునరెడ్డి ఆలయం వద్దకు చేరుకుని పరిశీలించారు.విషయం దావానలంలా ప్రచారం ఊపందుకుం ది.14 ఏళ్లుగా హుండీ లేకుండా,విరాళాలు సేకరించకుండ దినదినాభివృద్ధి చెందుతూ... కోరికలు తీర్చే కొంగు బంగారం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి సన్నిధానంలో చోరీ జరగడం తిరిగి యధాతథంగా బియ్యం ప్యాకెట్లు, సామాగ్రి పెట్టడం తో స్వామివారి మహిమలపై భక్తిశ్రద్ధలతో ప్రత్యేకంగా మండల ప్రజలు చర్చించుకోవడం విశేషంగా ఉంది.

# భక్తిశ్రద్ధలతో అమ్మ వారి నిమజ్జనం

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాలనీ లో(ఎస్సీ కాలనీలో) కొలువు తీరిన శ్రీ కనకదుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిమకు పూజలు చేపట్టిన శుక్రవారం అనంతరం భక్తిశ్రద్ధలతో నిమజ్జనం నిర్వహించారు. శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా శ్రీ దుర్గమ్మ ప్రతిమను హంటర్స్ యూత్ టీమ్, కాలనీ వాసుల ఆధ్వర్యంలో అరటి బోదెలు,కొబ్బరి ఆకులు,మామిడి తోరణాలు,విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. మండపంలో కనకదుర్గ అమ్మవారి ప్రతిమను కొలువు తీర్చి తొమ్మిది రోజుల పాటు నూతన వస్త్రాలతో వివిధ రూపాల్లో అలంకరించి,ధూప దీప నైవేద్యాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.రాత్రి వేళల్లో కళాకారులు భజనలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అన్ని ప్రసాదాలు



అందజేశారు. పదవ రోజు(చివరి రోజు) బుధవారం తెల్లవారుజామున నుండి పురోహితులు మంత్రోచ్ఛారణల మధ్య పూజలు నిర్వహించి, అమ్మవారికి నైవేద్యం సమర్పించి కర్పూర హారతి నీరాజనాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.చివరి రోజు దసరా సందర్భంగా వివిధ పుష్పాలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో అమ్మ వారి ప్రతిమని భక్తులకు దర్శనమిస్తూ..మండల కేంద్రం లో పురవీధుల గుండా ప్రధాన రహదారిపై ఊరేగింపు నిర్వహించారు. అనంతరం సమీప చెరువులో అమ్మవారి ప్రతిమను నిమజ్జనం చేసి దసరా ఉత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# నేడు కదిరి లో సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ పై అవగాహన ర్యాలీ

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల తగ్గించిన జీఎస్టీ పై నేడు కదిరి పట్టణంలో సూపర్ జీఎస్టీ.. సూపర్ చేంజ్ పై పట్టణ వాసులకు అవగాహన కల్పించడంతో పాటు ర్యాలీ నిర్వహిస్తున్న ట్లు కదిరి మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, ఎంపీ పీకే పార్థసారథి సైతం హాజరుకానున్నారని, అలాగే పట్టణంలో 53 లక్షలతో పనులు మంజూరు కావడం జరిగింది అని, ఆ పనులకు మున్సిపల్ చైర్ పర్సన్, ఎమ్మెల్యే, ఎంపీలు, పాల్గొని సైతం చేయడం జరుగుతుందన్నారు.

# బాబా శత జయంతి వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిద్దాం..

### అన్ని ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు చేయాలి...



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:–** శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను ప్రతిష్టాత్మకంగా, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో ముందస్తు ప్రణాళికతో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ లు సంయుక్తంగా ఆదేశించారు. శుక్రవారం శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలను పురస్కరించుకుని పుట్టపర్తిలోని పలు ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ కలసి ఏర్పాట్లపై పరిశీలించారు. శ్రీ సత్యసాయి మందిరం వెలుపల గల వెస్ట్ గేట్ వద్ద ప్రముఖులు, విదేశీ భక్తులు, ప్రజలు రాకపోకలకు ఇబ్బంది కలుగకుండా వేరు వేరుగా దారులు చేయాలని సూచనలు జారీ చేశారు. వడ్డీ వంక వద్ద, ఏపీ ఐఐసి ఇండస్ట్రియల్ పార్క్ వద్ద హెలిపాడ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. ఎత్తు పల్లాలు ఉన్న భూమిని చదును చేయించాల్సిన అవసరం ఉందని తెలిపారు. శ్రీ సత్యసాయి విమానాశ్రయం ను సందర్శించి ప్రముఖులు, వివి ఐపి ల రాకపోకలకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. శ్రీసత్యసాయి మందిరంలోని శ్రీనివాస గెస్ట్ హౌస్, ప్రైమరీ స్కూల్, హిల్ వ్యూ స్టేడియం తదితర ప్రాంతాలను పరిశీలించారు.

### పైడేటి పంచాయతీ కార్యదర్శికి

## సెలవు ఎవరు మంజూరు చేశారు?

**-పరిగి ఎంపీడీవో కార్యాలయంలో ఏం జరుగుతోంది..**



**పరిగి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో రంగస్థలంలో రాజకీయం మొదలైంది అన్నట్టుగా ఎంపీడీవో కార్యాలయంలో ఉద్యోగస్తులలో రాజకీయాలు మొదలైనాయి ఉన్నతాధికారుల సైడ్ ఉన్న ఉద్యోగికి సెలవు కావాలి అంటే ఎవరి పర్మిషన్ లేకపోయినా ఒక లెటర్ రాసి పడేసి వెళ్లిపోతే చాలు ఆ లెటర్ కు ఎంపీడీవో సంతకాలు లేకపోయినా పర్వాలేదు అన్నట్టుగా పైడేటి పంచాయతీ కార్యదర్శి సంజప్ప 1,3వ తేదీల్లో సెలవు కావాలని ఒక లెటర్ రాసి ఏవో అశ్వత్తప్ప కి అందించారు అయితే మరి ఆ లెటర్ ఎంపీడీవో రెడ్డప్ప దృష్టికి వెళ్లలేదు. కనీసం పంచాయతీ కార్యదర్శులు కార్యాలయంలో ఉన్నారా లేదా కూడా పట్టించుకునే స్థితిలో అధికారులు లేకపోవడం సిగ్గుచేటు ప్రతి నెల ఒకటో తేదీన గ్రామంలో పెన్షన్లు పంపిణీ చేసే కార్యక్రమం ఉంటుంది అని తెలిసి కూడా ఎంపీడీవో కార్యాలయంలో ఉన్నత అధికారులు పంపించడం చూస్తుంటే ఇక్కడ ఎవరి ఇష్టానికి వారు తయారవుతున్నారు. ఈ విషయంపై పైడేటి సచివాలయం పనిచేసే మరో ఉద్యోగి వెల్ఫేర్ శంకర్ ను కాల్ చేసి పంచాయతీ కార్యదర్శి అందుబాటులో ఉన్నారా అని అడిగితే సారు లీవ్ లో ఉన్నారు శుక్రవారం కార్యాలయానికి రాలేదు అని తెలిపారు. అయితే ఆ సెలవు ఏ ఒక్క ఉన్నత అధికారి కూడా చూడలేదు ఇంత జరుగుతున్న అధికారులు మౌనంగా ఉండటం చూస్తుంటే అధికారులు ఏ స్థాయిలో కిందిస్థాయి ఉద్యోగులకు సపోర్టుగా ఉన్నారో అర్థమవుతుంది. ఈ విషయంపై కలెక్టర్ గారు స్పందించి విచారణ చేసి ఎంపీడీవో కార్యాలయంలో అధికారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

### డ్వాక్రా సంఘాల పనితీరుపై

## సంతోషం వ్యక్తం చేసిన అసిస్టెంట్ కలెక్టర్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలంలోని వెన్నల మండల సమైక్య కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల సమైక్య శిక్షణ కార్యక్రమానికి అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల సమైక్య ప్రతినెలా జరుగు తీరు, వివో లీడర్లును అసిస్టెంట్ కలెక్టర్ అడిగి తెలుసుకొన్నారు. మండల సమైక్య కార్యదర్శి ప్రతినెల మీటింగ్ జరిగే తీరును వివరించారు. మాస నివేదికల ద్వారా వివో పనితీరు, చూడడం సిఐఎఫ్/బ్యాంకు/స్త్రీనిధి రుణాలు రికవరీ పై సమీక్ష చేస్తామని, రికవరీ సరిగ్గా లేని వారిపై కమిటీల ద్వారా అవగాహన కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల గురించి మరియు సాంఘిక సమస్యలపై చర్చించడం జరుగుతుందని, రైతు సంఘులు గురించి చర్చించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ, వెన్నెల మండల సమైక్య పుస్తకాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎంయు సిబ్బంది, మండల సమైక్య సిబ్బంది పాల్గొన్నారు.

### నిజాంను వెంటనే

## అనంతకు రప్పించాలి

### నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం డిమాండ్



**అనంతపురం, మేజర్ న్యూస్** సౌదీలో చిక్కుకున్న అనంతపురం నగరానికి చెందిన నిజాం ను వెంటనే అనంతపురం నగరానికి తీసుకు వచ్చేందుకు ప్రత్యేక చొరవతో రప్పించాలని అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం డిమాండ్ చేశారు. ఉపాధి కోసం వెళ్లి అనేక ఇబ్బందులు పడుతున్న నిజాం ను మానవ దృక్పథంతో ఆలోచించి ఇక్కడికి రప్పించేందుకు ప్రత్యేక కృషి చేయాలని ఆయన కోరారు. నిజాం పాస్పోర్ట్ ను స్వాధీనం చేసుకున్న కఫిల్ అతనిని అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అతని వీడియో వైరల్ గా మారిన నేపథ్యంలో త్వరితగతిన అతనిని ఇండియాకు రప్పించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఉద్యోగ అన్వేషణలో ఆయా ప్రాంతాలకు వెళ్ళిన వారు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మోసాలు చేస్తున్న ఏజెంట్ల పై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. నిజాం ను మానవ దృక్పథంతో ఆలోచించి వెంటనే స్పందించి సురక్షితంగా అనంతపురం తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వం పై ఉందని తెలిపారు. వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకొని రాష్ట్ర ప్రభుత్వం తన ఔన్నత్యాన్ని చాటుకోవాలని కోరారు.

### జిఎస్టి తగ్గింపుతో

## రైతులకు అందుబాటు ధరలో వ్యవసాయ పరికరాలు

### - జిల్లా వ్యవసాయ అధికారి యూ. ఉమామహేశ్వరమ్మ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుతో రైతులకు అందుబాటు ధరలోనే వ్యవసాయ పరికరాలు, పనిముట్లు కొనుగోలు చేయవచ్చునని జిల్లా వ్యవసాయ అధికారిని యూ. ఉమామహేశ్వరమ్మ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఏపీ ఆగ్రోస్ కార్యాలయ ప్రాంగణములో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ పరికరాలు, పనిముట్ల ప్రదర్శన జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి యూ. ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు, ఉత్పత్తుల పై జిఎస్టి 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం జరిగిందన్నారు. దీనివల్ల వ్యవసాయ పరికరాలు, యంత్రాలు కొనుగోలు చేసే రైతులకు ఇప్పుడు మంచి అవకాశం అని, ప్రతి రైతు జీఎస్టీ తగ్గింపును వినియోగించుకోవాలని తెలిపారు. మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ డ్రిప్పు , స్పింకర్ల పై జిఎస్టి తగ్గింపు వర్తిస్తుందని, గతంలో కంటే మరింత తక్కువ ధరలకే డ్రిప్పులు, స్ప్రింకర్లు కొనుగోలు చేయవచ్చునని, రైతులకు జిఎస్టి తగ్గింపు పై అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్.ఎస్ రేకలకుంట ప్రధాన శాస్త్రవేత్త విజయ శంకర్ బాబు , కె.వి.కె రెడ్డిపల్లి ప్రిన్సిపాల్ సైంటిస్ట్ మల్లేశ్వరి , ఆత్మ ప్రాజెక్టర్ పద్మలత ,ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు దేవానంద్ , వ్యవసాయ శాఖ ఏడిఏ జిఎం అల్తాఫ్ అలీ ఖాన్, జడ్పీఎన్ఎఫ్ లక్ష్మణ నాయక్, అనంతపురం మండల వ్యవసాయ అధికారి వెంకట్ కుమార్, టెక్నికల్ వ్యవసాయ అధికారులు రాఖేష్ నాయక్, వంశీకృష్ణ గార్లదిన్నె మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్, ఏఈఓలు బి మురళీకృష్ణ, మల్లికార్జున, అలేఖ్య, భాగ్యశ్రీ ,రైతు సేవ కేంద్ర సిబ్బంది, వివిధ గ్రామాల రైతులు, వ్యవసాయ పనిముట్ల, డీలర్లు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

సూర్య
www.suryaa.com
వాక్ ఇన్ ఇంటర్వ్యూ..
సబ్ ఎడిటర్లు కావలెను..
తెలుగు భాషపై పట్టుండి..
కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉన్న
సబ్ ఎడిటర్లు కావలెను.. సీనియార్టీకి మొదటి ప్రాధాన్యత
కల్పించడం అయినది..
సంప్రదించండి..
రీజనల్ మేనేజర్,
6301107116
నేటి దినపత్రిక సూర్య,
స్థానిక కార్యాలయం,
ఆదిమూర్తినగర్, లిటిల్ ఫ్లవర్
స్కూల్ వద్ద, అనంతపురము

### శ్రీ పట్టాభి రామస్వామి సన్నిధిలో

## డిఎస్పి, మున్సిపల్ కమిషనర్



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** విజయదశమి పండుగ శుభ సందర్భంగా శ్రీ పట్టాభి రామస్వామి సేవలో కళ్యాణదుర్గం డి ఎస్ పి రవిబాబు, మున్సిపల్ కమిషనర్ వంశీ కృష్ణ, శ్రీ పట్టాభి రామస్వామి బ్రహ్మోత్సవాలకు రూ.1,00,000ల విరాళం అందించిన దాత చాకలి పాతన్న శ్రీ పట్టాభి రామస్వామి దేవస్థాన అభివృద్ధి కమిటీ సభ్యులు విరాళం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంపై చెరగని ముద్ర వేసిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ



## నగర మేయర్ మహమ్మద్ వసీం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** భారత దేశంపై చెరగని ముద్ర వేసిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని నగర మేయర్ మహమ్మద్ వసీం కొనియాడారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని నగర పాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో గురువారం మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయ భాస్కర్ రెడ్డి,డిప్యూటీ కమిషనర్ పావనిలతో కలసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ బాపూజీ చూపిన సత్యం, అహింసా మార్గాలు భావితరాలకు బంగారు బాటగా నిలిచాయన్నారు. ప్రతిఒక్కరు అహింస మార్గంలో పయనించి గాంధీ ఆశయాల కోసం పాటుపడాలని సూచించారు. తాను నమ్మిన సిద్ధాంతాలను ఆచరించి దేశంలోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనే తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. గాంధీజీ సిద్ధాంతాలను ఆచరించినపుడే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రహంతుల్లా, లాలూ, ఈఈలు షాకిర్ హుస్సేన్, చంద్రశేఖర్, డిఈ నరసింహులు, నాయకులు కాకర్ల శీనా అధికారులు పాల్గొన్నారు.

# సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా ముగిసిన దసరా నవరాత్రులు, శిరిడి సాయిబాబా మహాసమాధి ఉత్సవం





**అనంతపురం, మేజర్ న్యూస్ :**

సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నవరాత్రులు పురస్కరించుకొని తొమ్మిది రోజులపాటు విశేషాలు హెూమాలు పూజలు నిర్వహించారు. చివరి రోజు దుర్గా సప్తశతి నవావరణ పూజ చండీ హెూమం పూర్ణాహుతి తదితర కార్యక్రమాలను నిర్వహిం చారు విజయదశమి రోజు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో బాబా నామస్మరణతో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తపోవ నంలోని శివ శక్తి సాయి దేవాలయంలో షిరిడి సాయి మహాసమాధి 107 వ పుణ్య తిథి పురస్కరించుకొని భక్తులచే 107 దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించ మని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డా॥ విజయ సాయి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీరాములు దేవేంద్ర బ్రహ్మానంద రెడ్డి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆకలి లేని అనంత

గత పది సంవత్సరాలుగా మహాత్మా గాంధీ జయంతి వర్ధంతి రోజులలో ఏ ఒక్క వ్యక్తి కూడా ఆకలితో పడుకోకూడదని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో అన్న ప్రసాద్ అన్న పంచిపెట్టారు ముఖ్యంగా ఈ సంవత్సరం గాంధీ జయంతి నాడు విజయదశమి రావడంతో వివిధ ప్రాంతాల్లో సాయి సేవకులు అన్నప్రసాద్ ప్రసాదాన్ని అందించి ఏ ఒక్కరు కూడా ఆకలితో లేకుండా చేశారని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు.

# గరీబ్ కా దర్ద్ ఆధ్వర్యంలో అనాధ శవానికి అంత్యక్రియలు

## మానవత్వాన్ని చాటుకున్న గరీబ్ క దర్ద్ ట్రస్ట్ సభ్యులు
## ముస్లిం ఆచారం ప్రకారం అంత్యక్రియలను నిర్వహించిన మానవతామూర్తులు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గరీబ్ క దర్ద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనాధ కి అంతక్రియలు అనంతపురం గవర్నమెంట్ హాస్పిటల్ లో గుంత కల్ మస్తాన్ వలీ దర్గాలో. అత్తర్ వలి అతను భిక్షాటన చేసుకుంటూ జీవనం చేసేవాడు. ఒకటవ తేదీ రాత్రి బీపీ తలకెక్కి గుంతకల్ హాస్పిటల్లో చేరారు పరిస్థితి విషమంగా ఉండడం తో అనంతపురానికి రెఫర్ చేశారు. తన శరీరం వైద్యానికి సహకరించకపోవడంతో ఉదయం తుది శ్వాస విడిచాడు. గవర్నమెంట్ హాస్పిటల్ వారు ఆవాజ్ వలి కి చెప్పారు. వారు గరీబ్ క దర్ద్ ట్రస్ట్ వారికి తెలియజేయడంతో ట్రస్ట్ ప్రెసిడెంట్ జిలాన్ మరియు వారి మిత్రబృందం హాస్పిటల్ నుండి డెడ్ బాడీ తీసుకొని అనంతపురం జామియా మజీద్ ముతవల్లి ఆల్ హాజ్ కే యం షకీల్ షఫీ కి తెలియజేయడంతో వెంటనే స్పందించి వారు ఖబరస్తాన్ మేనేజర్ కట్టుబడి బాబాజీ కు ఫోన్ చేసి చెప్పి ఒక్క రూపాయి తీసుకోకుండా అంతక్రియలు పూర్తి చేపించారు. ముత్తవల్లి ఆల్ హాజ్ KM షకీల్ షఫీ కి గరీబ్ క దర్ద్ ట్రస్ట్ వారు కృతజ్ఞతలు తెలుపుతున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ట్రస్ట్ ప్రెసిడెంట్ హాజీ జిలాన్ వైస్ ప్రెసిడెంట్ మసూద్ ఖాన్. మెంబర్ బిర్యానీ సాదిక్, హ్యూమన్ రైట్స్ హబీబ్ హ్యూమన్ రైట్స్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాము.

# దేశీయ తయారీ వస్తువుల కొనుగోలుకే మొగ్గు చూపాలి



## ఖాదీ సంతా కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకుల పిలుపు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** దేశ ప్రధాని మోడీ పిలుపుమేరకు ప్రజలందరూ దేశీయ తయారీ వస్తువుల కొనుగోలుకే మొగ్గు చూపాలని జిల్లా బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని టవర్ క్లాక్ సమీపంలోని ఆప్కో భవనంలో బిజెపి ఆధ్వర్యంలో ఖాదీ సంత నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర సెల్స్ కన్వీనర్, ఆత్మ నిర్భర్ భారత్ రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చిరంజీవి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆర్థికంగా బలమైన, ధృడమైన, ప్రపంచస్థాయిలో పోటీ పడగలిగే ఆత్మనిర్భర్ భారత్ కోసం పిలుపునిచ్చారన్నారు. ఆత్మనిర్భర్ భారత్ అంటే కేవలం ఆర్థిక బలమే కాదని, స్వదేశీ భావన, ఆత్మనిర్భరత, మన పని, వస్తువుల పై గర్వం అన్నారు. ఐదేళ్లలో ఆత్మనిర్భర్ భారత్ దిశగా జరిగిన ప్రయాణాన్ని, ప్రతి ఇంటా స్వదేశీ ఆచరించేలా ప్రేరణ కలిగించి ప్రతి ఒక్కరు సంకల్పం తీసుకావాలని, దేశ తయారీ వస్తువులు కొని భారతదేశం ఆర్థికంగా మరో అడుగు ముందు పోవడానికి మనమందరం కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు నిత్యం వాడే వస్తువుల్లో ఎక్కువ శాతం స్వదేశీ వస్తువులు కొనేలా ప్రతి ఒక్కరూ తమ జీవన ప్రయాణంలో మార్పులు చేసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి , సీనియర్ నాయకులు దేవిరెడ్డి లక్ష్మీదేవి, రత్నమయ్య లలిత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పామిశెట్టి నాగరాజు, ఈశ్వర్ ప్రసాద్ మారుతి గోవింద్ ప్రసాద్, జిల్లా కోశాధికారి అయ్యన్న, జిల్లా కార్యదర్శి కవితా శర్మ,మండల అధ్యక్షులు లక్ష్మణ్, చిత్రాల రాజేష్, చంద్రమోహన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శివ, గణేష్, ఆనంద్, చలపతి, నాగరాజు, ఆశావాది రవికుమార్, కాటమయ్య, నరేంద్ర, నారాయణస్వామి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు & డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు కాపు రాక్స్ టీమ్ తరపున కృతజ్ఞతలు

## సత్యసాయి జిల్లా కాపు రాక్స్ టీం అడ్మిన్ కాపు రామాంజనేయులు



**మడకశిర మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు లకు మరియు మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు కాపు, బలిజ, ఒంటరి, తెలుగ కులస్తుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ గత నెల రోజుల క్రితం దొమ్మర కులస్తులను జీవో, నెంబర్5ను ప్రకటించి గిరిబలిజ, అని వారికి జీవోను విడుదల చేయడం జరిగినది. ఈ విషయాన్ని కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో సీఎం,డిప్యూటీ సీఎం, వెంటనే స్పందించి రాష్ట్రంలో ఉన్నటువంటి కాపుల మనోభావాలను దెబ్బతీయకుండా ఎంతో పెద్ద మనసుతో దొమ్మర కులానికి జీఓ నెంబరు 5 ద్వారా కొత్తగా పెట్టిన గిరిబలిజ అన్న పేరును ఉపయోగించకుండా రాష్ట్ర ప్రభుత్వం కొత్త జీఓ నెంబర్ 7నిన్నటి రోజు విడుదల చేయడం జరిగినది. ఈ పోరాటంలో కాపు రాక్స్ ఫౌండర్ పెద్దిరెడ్డి శివ భాస్కర్, కు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తదితర రాష్ట్రాలలో ఉన్నటువంటి కాపు రాక్స్ టీం సభ్యులకు, రాష్ట్రంలో ఉన్నటువంటి కాపు పెద్దలందరికీ మరియు ఈ పోరాటంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కాపు రాక్స్ టీం తరుపున మరియు సత్యసాయి జిల్లా కాపు రాక్స్ టీం అడ్మిన్, మడకశిర కాపు రామాంజనేయులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన కలెక్టర్ శ్యాం ప్రసాద్





## స్వాగతం పలికిన తహసిల్దార్ సౌజన్య లక్ష్మి

**లేపాక్షి మేజర్ న్యూస్ :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లేపాక్షి ఆలయాన్ని దుర్గాష్టమి పండుగ రోజున శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ కుటుంబ సమేతంగా సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా తహసిల్దార్ సౌజన్య లక్ష్మి మొదట స్వాగతం పలికారు, ఆ తర్వాత ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసులు, లక్ష్మీ నరసింహ శర్మలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ఆలయ విశిష్టతను గైడ్ ద్వారా తెలుసుకోవడం జరిగింది వేలాడే స్తంభం, విరూపణ రక్తచాయాలు, ఏడు శిరస్సుల నాగేంద్రుడు, అసంపూర్తి కళ్యాణమండపం, సీతాదేవి పాదం, గణపతి విగ్రహం తదితర వాటిని చూసి వారు చెందారు, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు, చివరగా ఆలయ మర్యాదలతో చైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈవో నరసింహమూర్తి, తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, రెవెన్యూ సిబ్బంది, ట్రైన్ ఎస్ఐ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి

### కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



పుట్టపర్తి, మేజర్ న్యూస్: అహింసా, శాంతి, స్నేహ భావాలు మానవత్వాన్ని పరిమళింపజేస్తాయని, ప్రపంచానికే ఆదర్శవంతమైన గాంధీ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన మహాత్మాగాంధీ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తో పాటు ఇంఛార్జి డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, హెల్త్ ఆఫీసర్ నరసింహ, కలెక్టరేట్ ఏవో వెంకటనారాయణ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం, జాతి ఉనికి కోసం ప్రతి ఒక్కరూ నాయకులుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నేర్చుకోవాలనే జిజ్ఞాస ఉంటే ఎన్ని అవరోధాలు ఎదురైనా లక్ష్యాన్ని అనతి కాలంలోనే అందుకునే అవకాశాలు చేరువవుతాయన్నారు. మహాత్మా గాంధీని జాతిపితగా జాతి మొత్తం పిలుస్తోందంటే ఆయన యావత్ భారత జాతికి కల్పించిన స్వేచ్ఛా జీవితమే ప్రతీక అన్నారు. వ్యక్తిగత పరిశు భ్రత అనేది మనిషిలో పాజిటీవ్ ఆలోచనా దృక్పథాన్ని పెంపొందిస్తుందన్నారు. కుల, వర్గ, మత బేధాలను వీడి స్నేహ పూర్వక స్వేచ్ఛా వాతావరణాన్ని పెంపొందించాలన్నారు. బాలికలకు రక్షణ కల్పిస్తూ, బాలికల విద్యను ప్రోత్సహిస్తూ, బాల్య వివాహాలను అరికట్టి వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ కలలను మన ప్రభుత్వం సంపూర్ణ స్థాయిలో సాకారం చేస్తోందన్నారు. గాంధీజీ కలలు కన్న సామ్రాజ్యం ఇపుడు మన కళ్ళముందే ప్రత్యక్షంగా కనిపిస్తోందన్నారు.

## ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెదేపా నాయకులు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : రాయదుర్గం అభివృద్ధి ప్రదాత, పేద ప్రజల పాలిట పెన్నిధి, రాయదుర్గం శాసనస భ్యులు ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన తెదేపా నాయకులు.. విజయ దశమి రోజు ఆయన పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు, రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంత్ రెడ్డి, పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ ఎంపీటీసీ తలారి గంగాధర్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ దొడగట్ట రామాంజనేయులు , సీనియర్ నాయకులు కల్యం తిప్పే స్వామి, తెలుగు యువత కార్యదర్శి చన్న వీర తదితరులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యేకు పూలమాలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఘనంగా ఎమ్మెల్యే కాలవ జన్మదిన వేడుకలు

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు జన్మదిన వేడుకలు మండల వ్యాప్తంగా గురువారం తెదేపా నాయకులు నిర్వహించారు.. మాజీ మండల కన్వీనర్ మాకాని వెంకటేశులు ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలో గర్భిణీలకు మహిళలకు, చీరల పంపిణీ చేపట్టారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కోసి ఘనంగా కార్యకర్తలు మిఠాయిలు పంచుకు న్నారు.. అనంతరం పార్టీ ఆఫీస్ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు మాకాని తెలిపారు .. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బోయ నాగ, మాకాని నల్లయ్య, మా కాశి బసవరాజు, సిద్దాపురం రాజ, ఖాసీం పీరా, పెద్ద ఎత్తున తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.





## తడి, పొడి చెత్తలను వేర్వేరుగా అందించండి : ఎంపీడీవో

కదిరి రూరల్, మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం కదిరి మండలం లోని కదిరికుంట్ల పల్లి గ్రామ పంచాయతీ రాజారెడ్డి కాలనీ, సోమేష్ నగర్, అలంపూర్ లలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో ఎంపీడీవో పోలప్ప పరిశీలించడం జరిగింది. అదేవిధంగా ఇంటింటి నుండిచెత్త సేకరణ కూడా ప్రతి రోజు జరగాలని, క్లాప్ మిత్రలకు, పంచా యతీ కార్యదర్శి కి చెప్పడం జరిగింది. అదే విధంగా క్లాప్ మిత్ర నుంచి ప్రతీ రోజూ ఇంటి నుండి చెత్త సేకరించాలన్నారు. అదేవిదంగా ఐ వి ఆర్ ఎస్ కాల్స్ పై గ్రామ ప్రజలకు మైకు తో ఎంపీడీవో పోలప్ప, పంచాయతీ కార్యదర్శి డి. రామ్మోహన్ లు ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి ప్రాంతీయ వైద్యశాల లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని శు క్రవారం ఇంచార్జ్ సూప రింటెంట్ కి సిపిఎం నాయకు లు వినతిపత్రం సమర్పిం చారు. నాయకులు మా ట్లాడుతూ కదిరి ప్రాంతీయ వైద్యశాల 10 మండలాల నుంచి అనేకమంది రోగులు వస్తుంటారు. ఓపి చీటి రాయడానికి ఓటీపీ నెంబ ర్లు అడుగుతున్నారు. చాలా మంది ఫోన్లు తెచ్చుకోలేని వారు గంటల తరబడి నిల్చున్న పేర్లు రాయడం లేదు. ప్రతిరోజు ఆసుపత్రికి 600 మంది దాకా రోగులొస్తుంటే మరుగుదొడ్లు కేవలం ఒక్కటే ఉండడంవల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా వర్షాకాలంలో విష జ్వరాలు వచ్చి రక్త పరీక్ష చేయించుకోవడానికి అక్కడ సిబ్బంది నలుగురు ఉండాల్సిన చోట కేవలం ఇద్దరే ఉండడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రిలో వైద్య సిబ్బందిని, తాగునీటి సౌకర్య కల్పించాలని సిపిఎం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగన్ మోహన్, బాబ్జాన్, రామ్మోహన్, సుధాకర్ రెడ్డి, రఫీ, ఆంజనేయులు, గంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## శమీ పూజతో ముగిసిన శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు..

### పుర వీధుల గుండా శివపార్వతుల గ్రామోత్సవం....



లేపాక్షి మేజర్ న్యూస్ : లేపాక్షి లోని వీరభద్రాలయంలో శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు శమీ పూజతో ముగిశాయి. ఆలయ చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమారులు శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయం నుండి ఊరేగింపుగా రథం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఆలయం నుండి ప్రధాన వీధుల గుండా శివపార్వతులను ఊరేగింపుగా నంది విగ్రహం వరకు తీసుకువచ్చారు. ఆలయ అర్చకులు శ్రీనివాస్ కుమార్ వేదమంత్రోచ్ఛారణల మధ్యన శమీ పూజ నిర్వహించారు. కరణం రాంప్రసాద్ శమీ వృక్షంపై విల్లమ్ములు ప్రదర్శించారు. శమీ పూజలతో శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిశాయి.

## జర్నలిస్టులకు దసరా కానుకగా సరుకులు పంపిణీ చేసిన తెదేపా నాయకులు



అగళి మేజర్ న్యూస్: అగళి మండలంలో దశాబ్ద కాలంగా పనిచేస్తున్న పత్రిక విలేకరులకు 16 మందికి జెడ్పిటిసి ఉమేష్ కు చెందిన జ్యువెలరీ షాపులో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆదేశాల మేరకు దసరా పండుగ సందర్భంగా నిత్యావసర సరుకులను తెలుగుదేశం పార్టీ నాయకులు పంపిణీ చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ఎలాంటి జీతాలు తీసుకోకుండా ప్రజల సమస్యలను పత్రికల్లో వ్రాస్తూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలకు పరిష్కారం చూపుతున్న విలేకరుల కుటుంబాలను ఎంతో కొంత ఆదుకోవాలనే ఆలోచనతో ఈరోజు నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగిందని జెడ్పిటిసి ఉమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తిప్పేస్వామి, జెడ్పిటిసి ఉమేష్, సింగిల్ విండో అధ్యక్షుడు కుమారస్వా మి, ఎస్సిబిజ మంజు, కోడిపల్లి రమేష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచా యాదవ్, పోస్ట్ రాజన్న, ముత్తేపల్లి రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బత్తల హరి ప్రసాద్ కు అభినందనల వెల్లువ



కదిరి, మేజర్ న్యూస్ : వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కదిరికి చెందిన డాక్టర్ బత్తల హరి ప్రసాద్ ను వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు గా నియమించారు. శుక్రవారం కుమ్మర మాండ్లపల్లి లోని ఆయన స్వగృహం నందు వైఎస్సార్సీపీ నాయకులు, పూలమాలలు వేసి దృశ్యాలు కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భం గా పార్టీ అధిష్ఠానం ఇచ్చిన బాధ్యత ను డాక్టర్ బట్టల హరిప్రసాద్ శక్తివంచన లేకుండా కృషి చేస్తారని నాయకులు పేర్కొన్నారు. సందర్భంగా డాక్టర్ హరిప్రసాద్ స్పందిస్తూ తనకు శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గంలోని నాయకులతోపాటు సోషల్ మీడియా ఇన్చార్జులు, మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నజీర్ ఖాన్, సమీర్ ఖాన్, అల్లా బకాష్ ఇతర నాయకులు ఉన్నారు.

## జీఎస్టీ వలన తగ్గిన ధరలతో రైతులకు ఊరట



తనకల్లు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని మల్లిరెడ్డిపల్లి గ్రామం లో డిఏఓ రామా నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎ వో రామానాయక్ మా ట్లాడుతూ,ట్రాక్టర్లు, వాటి పరికరాలు, వ్యవసాయ పనిము ట్లపై జీఎస్టీ 12 నుండి 5 శాతానికి తగ్గించ దంతో రైతులకు ఊరట కలిగింద న్నారు. రైతులు యూరియా బదులు నానో యూరియా వాడాలని సూచిం చారు. డ్రిప్, స్ప్రింక్లర్ వంటి పరికరాలు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తగ్గించిన జిఎస్టి వలన మరింత సులభంగా రైతులకు అందుబాటులోకి వస్తాయని ఏపిఎంఐపి పీడీ సుదర్శన్ తెలియ జేశారు. ముఖ్యంగా క్రిమి సంహారక మందు లు, ఎరువులపై తగ్గిన జీఎస్టీ ధరలను రైతులు సద్వినియో గం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కదిరి ఏడిఏ సనావుల్లా, ఎంపీడీవో రామా నాయక్, హెచ్ ఓ లావణ్య, ఏవో భారతి, ఎంఐ ఏఓ చంద్రశేఖర్, వి ఏ ఏ సంధ్య, జన జాగృతి సంస్థ సిబ్బంది శ్రీనివాసులు రెడ్డి, రైతులు గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 7న ఛలో విజయవాడ

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: ఉద్యోగ ఉపాధ్యాయ విద్యారంగ అపరిష్కృత సమస్యల పరి ష్కారం కోసం ఫ్యాప్టో ఆధ్వర్యంలో అక్టోబర్ 7న ధర్నా చౌక్ విజయవాడ నందు నిర్వహిస్తున్న ధర్నా కు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని జిల్లా ఫ్యాప్టో ప్రధాన కార్యదర్శి కట్టుబడి గౌస్ లాజం పిలుపు నిచ్చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డీఏలు, మధ్యంతర భృతి 30 శాతం ప్రకటించాలని,సి పి యస్ రద్దు చేయాలని, బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని, అపరిష్కృతంగా ఉన్న దాదాపు 20 డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## ఘనంగా వసంతోత్సవ కార్యక్రమం.

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో శుక్రవారం వసంతోత్సవ కార్యక్ర మాన్ని వైభవంగా నిర్వహించారు. దసరా ఉత్సవాల ముగింపు సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వసంతోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఘనంగా జరిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి వసంతాభిషేకాలు సమర్పించి, భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య మహిళలు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నూతన గృహప్ర వేశంలో పాల్గొన్న కదిరి వైసిపి ఇంచార్జ్ బియస్ మక్బూల్



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చీకటిమానిపల్లి గ్రామంలో వైఎస్ఆర్సీ పీ నాయకులు భూషణ్ రెడ్డి నూతన గృహప్రవేశ పూజా కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ గృహప్రవేశ కార్యక్రమంలో వైయ స్సార్సీపి కదిరి నియోజవర్గ సమన్వ యకర్త బియస్ మక్బూల్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కొక్కంటి శ్రీనివాసులునాయుడు, కొండా మల్లికార్జున, దూసాని నీలకంత రెడ్డి, హరినాథ్ రెడ్డి, ప్రకాష్, బీరప్ప, తాహిర్, భాను తదితర నాయ కులు పాల్గొన్నారు.వైసిపి నాయకులు భూషణ్ రెడ్డి కుటుం బానికి శుభాకాంక్షలు తెలుపుతూ స్నేహ పూర్వక వాతావరణంలో కార్యక్రమం కొనసాగింది.




## ఆర్డిటి సంస్థను పేదలకు దూరం చేసి అనంతపురాన్ని ఎడారి చేయకండి

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం స్థాపనకు నిజమైన కృషి చేసింది ఆర్డీటీ సంస్థ మాత్రమేనని, అలాంటి ఆర్డీటీ సంస్థను పేదలకు దూరం చేసి, అనంతపురం జిల్లాను ఎడారి చేయొద్దని కోరుతూ ఆర్డీటీ సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రిజిస్ట్రేషన్ వెంటనే మంజూరు చేయాలని కోరుతూ, సేవ్ ఆర్డీటీ జేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి, కళ్యాణదుర్గం పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద గాంధీ జయంతి రోజున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సేవ్ ఆర్డీటీ జేఏసీ అధ్యక్షులు తెనగల్లు లింగప్ప, జేఏసీ సభ్యులు, ఆర్డీటీ సంఘం ఉపాధ్యాయులు, ఆర్డీటీ సంస్థ లబ్దిదారులు, జన విజ్ఞాన వేదిక సభ్యులు కంబాల పల్లి తిమ్మారెడ్డి, చల్లా కిషోర్, కళ్యాణదుర్గం పట్టణ మునిసిపల్ ఛైర్మన్ రాజ్ కుమార్, మాజీ జెడ్పీటీసీ ఎన్ రాజగోపాల్, వైఎస్సార్సీపీ మండలాల కన్వీనర్లు ఎంఎస్ హనుమంతరాయుడు, పాలబండ్ల చంద్రశేఖర్, గోళ్ల సూరి, గొల్ల హనుమంత రాయుడు, ఆర్డీటీ సంస్థ అభిమానులు పాల్గొన్నారు.

### ఇక నుంచి తగ్గిన ధరలకే

# వ్యవసాయ పనిముట్లు

### ఎరువులు, పురుగు మందులు, ట్రాక్టర్ పై జీఎస్టీ 12 నుంచి 5 శాతానికి తగ్గింపు : ఏడిఏఎస్ సత్యనారాయణ

**విడపనకల్, మేజర్ న్యూస్ :** రైతులు వినియోగించే ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ పనిముట్లపై జీఎస్టీ 12 నుంచి 5 శాతానికి తగ్గిందని, రైతులు తగ్గిన ధరలపై అవగాహన కలిగి ఉండాలని ఏ డి ఏ ఎస్ సత్యనారాయణ తెలిపారు. మండలంలోని పాల్తూరులో శుక్రవారం వ్యవసాయ పనిముట్ల ప్రదర్శన నిర్వహించగా ఏడీఏ ఎస్. సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా జీఎస్టీ తగ్గింపుతో కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. రైతులు వినియోగించే వ్యవసాయ పనిముట్ల పై జీఎస్టీ 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడంతో అన్నదాతకు భారీ ఊరట చేకూరుతుందని గుర్తు చేశారు. ట్రాక్టర్, స్ప్రేయర్లు, వ్యవసాయ పరికరాలైన



రోటవేటర్, టిల్లర్, విత్తన గొర్రు, తదితర పనిముట్లపై జీఎస్టీ 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గిందని, ఇకనుంచి తగ్గిన ధరలకే వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉంటాయని అవగాహన కల్పించారు. అదేవిధంగా ఏడిఏ సత్యనారాయణ ఈ పంట నమోదు పై రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య, రైతు సేవా కేంద్రం సిబ్బంది కుల్లాయి నాయక్, మెర్సీ, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ఎంపీపీ పై అవిశ్వాసం పెట్టాలని ఆర్డిఓకు వినతి పత్రం అందించిన వైసిపి ఎంపీటీసీలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప ఎంపీపీ పెద్దన్న పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని ఎనిమిది మంది వైసీపీ ఎంపీటీసీలు కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత్ బాబుకు శుక్రవారం వినితి పత్రం అందజేశారు. ఎంపీటీసీలు మాట్లాడుతూ ఎంపీపీ పెద్దన్న మండల అభివృద్ధికి మాతో సహకరించకుండా ఏకపక్షంగా వ్యవహారిస్తున్నాడని, ఎంపీటీసీ సభ్యులకు కనీస మర్యాద ఇవ్వకుండా తక్కువ చేసి చూడడం, మండల పనుల విషయంలో కనీసం ఎంపీటీసీ సభ్యులకు తెలుపుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నాడని, ఇలా అనేక కారణాలతో మెజార్టీ సభ్యులైన మేము ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం 1991 లోని 245 సెక్షన్ 1 మేరకు ఎంపీపీ పెద్దన్న పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని నిర్ణయించుకున్నాము. కావున ఎంపీపీ పెద్దన్న పై అవిశ్వాసం తీర్మానం చేపట్టాలని మెజార్టీ సభ్యులు తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో జిల్లా అధికారి ప్రతినిధి వీరన్న, మండల కన్వీనర్ మచ్చన్న నాయ కులు శ్రీనివాసులు, శివలింగప్ప, త్రిలోక్ రెడ్డి, శ్రీనివాసులు, వెంకటరెడ్డి, గోవింద్ రెడ్డి, రమేష్ మోహన్, ఎంపీటీసీలు వరలక్ష్మి, ప్రభావతమ్మ, రేఖమ్మ, నాగరత్నమ్మ, అంజనమ్మ, సురేష్ ప్రసాద్ వీర బొమ్మన్న, పాల్గొన్నారు.

## గ్రామ సేవతో గాంధీజీకి విలువల బడుల నివాళి



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విలువల బడులలో జాతిపిత మహాత్మా గాంధీజీ 156వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయాన్నే విలువల బడుల ఉపాధ్యాయులు, కోఆర్డినేటర్లు, విద్యార్థినీ విద్యార్థులందరూ మహాత్మా గాంధీజీ జోహార్, సత్యమేవ జయతే, మన గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం. ఆరోగ్యంగా జీవిద్దాం ప్రకృతిని కాపాడుదాం, మన భవిష్యత్తును కాపాడుకుందాం అంటూ నినాదాలు చేస్తూ వారి గ్రామ పరిసరాలను, పాఠశాల ప్రాంగణాలను శుభ్రం చేసి, మొక్కలు నాటి బాపూజీకి ఘనంగా నివాళులర్పించారు. పర్యావరణాన్ని పరిరక్షించడం, పరిశుభ్రతను పాటించడం ప్రతి పౌరుడి ప్రథమ బాధ్యత అన్న గాంధీజీ స్ఫూర్తిని "గ్రామసేవ" కార్యక్రమం ద్వారా గొప్పగా చాటిన విలువల బడుల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులను సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎస్కే లెనిన్ బాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో విలువల బడుల ఉపాధ్యాయులు దిలీప్, మల్లికార్జున, అనిత, నాగరాజు, నాగభూషణ, నింగప్ప, కావ్య, లీలావతి, హనుమంతరాయుడు, గిరి ప్రసాద్, కోఆర్డినేటర్ శ్రీకాంత్, చరణ్, అక్షయ, అఖిల్ ప్రసాద్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## రీ సర్వేపై రైతులకు అవగాహన కార్యక్రమం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో రీ సర్వేపై రైతులకు అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ రీ సర్వేలో భాగంగా మూడో విడత నందు మండలంలో ఎర్రగుడి గ్రామంను ఎంపిక చేయడం జరిగింది. ఉన్నత అధికారుల సూచనలు మేరకు ఎర్రగుడి గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామసభ యందు రైతులకు రీసర్వ్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడమైనది. మరియు గ్రామంలో అధికారులు, రైతులు, ప్రజలు ర్యాలీ నిర్వహించి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దారు గురుబ్రహ్మ, మధుసూదన్ రావు, మండల సర్వేయర్ ప్రభాకర్ విఆర్ఓలు ఎర్రి స్వామి, ప్రదీప్ సర్వే అరుణ, రాజు, చంద్ర శేఖర్, వన్నూరు స్వామి, శేఖర్, దాదా కలందర్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి పట్టణ కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సర్కిల్ నందు జాతిపిత మహాత్మా గాంధీ మరియు స్వాతంత్ర సమర యోధులు, మాజీ భారత ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను పురస్కరించుకుని జేసీ ఆభిమానులు మరియు టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆది నారాయణ, నీలకంఠ మరియు నాయకుల ఆధ్వర్యంలో గాంధీ విగ్రహంనకు మరియు లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. జేసీ అభిమాని విశ్వం మాట్లాడుతూ శాస్త్రి, గాంధీజీ నుండి " కఠోర శ్రమ ప్రార్థనతో సమానం" అని కావున కష్టపడితే అన్ని సాధ్యమేనని నిరూపించారు అని, అలాగే గాంధీ అవలంభించిన సత్యం, అహింస మార్గాలను ఎంచుకొని జీవితంలో ముందుకెళ్లాలని, శాస్త్రి గారు రైల్వే మంత్రిగా తన హయాంలో జరిగిన ప్రమాదానికి భాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేసిన గొప్ప వ్యక్తి అని అలాగే "జై జవాన్ జై కిసాన్" అనే నినాదంతో సైనికులకు, రైతులకు అండగా నిలిచి అందరిలోను వారి గొప్పతనాన్ని వివరించిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ ప్రెసిడెంట్ తిరంపురం నీలకంఠ, గన్నె రమేష్, బొట్టు శేఖర్, మైనారిటీ అధ్యక్షుడు సుభాన్, క్లస్టర్ ఇంచార్జ్ మాయకుంట్ల నారాయణస్వామి, బేల్దారి బాల కృష్ణ, కడ్డీల నాగేంద్ర, బోయ పాండు సెల్ పాయింట్ చాంద్ భాషా, ఫైబర్ నెట్ చందు, ఫిరోజ్, గోపి, టీచర్ వెంకటేష్, వంకం నాగరాజు, శివ, కార్తీక్, పల్లా శివ, కుమారస్వామి, యువరాజ్, చక్రి, రాహుల్ పాల్గొన్నారు.

## డి యం హెచ్ ఓ కార్యాలయం లో డెమో గా విధులలో చేరిన ఈడిగ నాగరాజు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయం లో మాస్ మీడియా విభాగం కు విభాగ అధికారిగా ఇదే కార్యాలయం లో పి ఓ డి టి టి విభాగంలో హెచ్ ఈ ఈ ఓ గా పనిచేస్తున్న ఈడిగ నాగరాజు పదోన్నతి పొంది జిల్లా మాస్ మీడియా అధికారిగా డెమో విభాగంలో విధులలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ని కలిసి రిపోర్టు చేసుకున్నారు జిల్లా మాస్ మీడియా అధికారిగా పదోన్నతి పొంది విధులలో చేరిన నాగరాజు గతంలో ను కార్యాలయం లో పలువూరు అధికారులు మరియు సిబ్బంది అభినందనలు తెలిపారు.

## అభివృద్ధి, సమస్యలపై గ్రామ సభలలో చర్చ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము అర్బన్, రూరల్ గ్రామ పంచాయతీల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సభలలో ప్రధానంగా గ్రామాలలో జరిగిన అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, 2025-26 సంవత్సరానికి పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు, పంచాయతీలో ఆదాయం, ఖర్చు అంశాలపై గ్రామ సభలలో చర్చించారు. ఈ సభలలో మండల అధికారులు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు



**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా ఎస్ పి జగదీష్ ను శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి ,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలపై వారు ఎస్పీతో చర్చించారు.

## ఘనంగా ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు



**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక పట్టణం లో వెలసిన అమ్మవారి దేవాలయాల్లో గత 9 రోజులుగా నిర్వహించిన శరన్నవరాత్రి ఉత్సవాల వేడుకలు విజయదశమి పర్వది నాన ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా పట్టణం లో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ప్రముఖ అమ్మవారి దేవాలయ తో పాటు వివిధ ప్రాంతాలలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రత్యేకంగా నిర్వహిం చారు. జలదుర్గాదేవి దేవాల యం, ఎల్లమ్మ దేవాలయం, రేణుక ఎల్లమ్మ దేవాలయం, చౌడేశ్వరి దేవాలయం, కన్యకాపరమేశ్వరి దేవాలయం,గాయత్రి దేవాలయం కొల్లాపురమ్మ దేవాలయం, గంగమ్మ దేవాలయం,పులేకమ్మ దేవాలయం,దొండ మరిగమ్మ దేవాలయం ,అన్నపూర్ణేశ్వరి దేవాలయం, గాంధీ సర్కిల్లో తదితర అమ్మవారి దేవాలయాల్లో శరన్నవరాత్రి పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి. విజయదశమి సందర్భంగా సందర్భంగా అశేష జన సందోహం నడమ వేదమంత్రాలతో మూలవిరాట్ అమ్మవారి విగ్రహాలకు అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు, 9 రోజులు గా అమ్మవారి విగ్రహాలకు వివిధ రూపాలలో అలంకరణ గావించి భక్తాదులకు దర్శనభాగ్యం కల్పించారు. విజయదశమి సందర్భంగా గురువారం సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు వివిధ రకాల పూలతో అలంకరించి పల్లకిలో మేళ తాళాలతో పురవీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తాదులు పాల్గొని అమ్మవార్లకు పూజలు గావించి తమ భక్తిని చాటుకున్నారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తాదులకు తీర్థప్రసాదాలు అన్నదానం గావించారు.

# పరిశుద్ధాత్మతో దేవుని కృప పొందాలి

### 64వ జిల్లా పాస్టర్ల వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశంలో ముఖ్య ప్రసంగీకులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ప్రతి దైవజనుడు పరిశుద్ధాత్మ ద్వారా ప్రేమతో దేవుని కృప పొందాలని ముఖ్య ప్రసంగీకులు బిషప్ డాక్టర్ ఎం ఫ్రాన్సిస్ జాక్సన్ బోధించారు. అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 64 వ సర్వసభ్య సమావేశము శుక్రవారం అనంతపురం రూరల్ మండలం రాచాను పల్లి గ్రామంలోని యేసు కృపా మందిరంలో జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్. రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య ప్రసంగీకులుగా హాజరైన బిషప్, సీనియర్ పాస్టర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎంపీసీ మౌంట్ జాయన్ పెంతుకోస్తుల చర్చ్, కర్ణాటకకు చెందిన ఎం. ఫ్రాన్సిస్ జాక్సన్ ప్రసంగిస్తూ ప్రస్తుత కాలంలో ప్రతి దైవజనుడు ఆషేరు వలె ఆశీర్వదింపబడిన వాడును, అభిషేకించబడినవాడు, ప్రేమతో తన సహోదరులతో కలిసి ఉండాలని కృప పరిశుద్ధాత్మ దేవుడు ద్వారా పొందుకోవాలని బోధించారు. యేసు కృపా మందిరం సంఘ కాపరి పాస్టర్ నవీన్ ప్రసంగమును తెలుగులోనికి అనువాదము చేశారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా పాస్టర్. రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు , వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు , సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్, జాయింట్ సెక్రెటరీ పాస్టర్. వి. మనష్షే , ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. జహంగీర్ జాషువా , పాస్టర్. విజయ్ సింహ , పాస్టర్. చార్లెస్ నాయక్ , పాస్టర్. లాబాను సుధాకర్ పాల్గొన్నారు. గౌరవ అధ్యక్షులు రెవ. బందెల రాజు, ఏ వో బైబిల్ మిషన్,గౌరవ అతిథి పాస్టర్ ఆనంద్ రాజు, ప్రాజెక్టు క్రైస్ట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీస్,కర్ణాటక శుభాకాంక్షలు తెలియజేశారు. గౌరవ సలహాదారులు పాస్టర్ శాంసన్ నాయక్, పాస్టర్ గిద్యోను, పాస్టర్ చల్లా కిషోర్ చౌదరి ,రెవ. జీవ ప్రకాష్ ,శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రార్థన కోఆర్డినేటర్ పాస్టర్ శాంత వర్ధన్ పాల్గొన్నారు. దైవజనులందరూ దేశము కొరకు రాష్ట్రం కొరకు ప్రత్యేకంగా అనారోగ్యముతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారికోసం వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు ప్రార్థించారు. వైద్య సహాయము నిమిత్తము పాస్టర్ ఆనంద్ కళ్యాణదుర్గం రూ. 10,000, పాస్టర్ జాన్సన్ గుమ్మగట్ట రూ. 15,000,చర్చి నిర్మాణము కొరకు పాస్టర్ శాంసన్ నాయక్ అనంతపురంకి రూ. 26,000 జయరాజు నాయక్ వరలి కళ్యాణదుర్గం రూ. 15,000అందజేశారు. అసోసియేషన్ విచ్చేసిన అతిథులను మూమెంటో, శాలువాతో సత్కరించారు. సభ్యులందరూ ప్రేమ విందులో పాల్గొన్నారు.



## అమ్మాజీ ఆలయానికి లక్ష రూపాయల విరాళం అందించిన హలుకూరు కాంతరాజు..

**రొళ్ల మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం లోని రొళ్ల మండల పరిధిలోగల జిరిగేపల్లి,గ్రామంలో అమ్మాజీ జాతర ఉత్సవ మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా.. వైయస్సార్సీపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హలుకూరు కాంతరాజు,పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొని అనంతరం జాతర ఉత్సవ మహోత్సవాల్లో పాల్గొన్న తదనంతరం ఆలయ అభివృద్ధి కోసం తనవంతుగా ఒక లక్ష ఒక్క రూపాయి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా..ఆలయ కమిటీ మరియు నిర్వాహకులు. విరాల దాత కాంత రాజుకు శాలువా కప్పి సన్మానించారు. ఆలయ అర్చకులు కాంతరాజును ఆశీర్వదిస్తూ.. భవిష్యత్తులో అమ్మవారి ఆశీస్సులు పొంది మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని దీవించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు గుడిబండ మండల కన్వీనర్,డి.ఎల్,ఎంజారే గౌడ్,దొక్కలపల్లి సర్పంచ్ నటరాజు, రామకృష్ణారెడ్డి,కోడిపల్లి కామరాజు, ఆవినకుంట రంగనాథ్,రామన్నపల్లి మంజు, భద్రేపల్లి,జగన్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి తెదేపాలో చేరికలు

### పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు.,



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వైబి హళ్లి, పత్తి కుంట గ్రామాలకు చెందిన పలు వురు వైసిపి నాయకులతో పాటు 50 కుటుంబాలు వైసీపీని వీడి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరారు. పార్టీ లోకి చేరిన నాయకులకు వారు పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లు, కౌన్సిలర్లు, సింగిల్ విండో అధ్యక్షులు తెదేపా నాయకులు జయసింహ, శ్రీధర్ , చక్రంరాజు హనుమంతగౌడ్ ,రంగరాజు, నరసే గౌడ్ లక్ష్మప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ స్మశానవాటికులకు జంగిల్ క్లీనింగ్, రహదారులు ఏర్పాటు..



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండలం పలు గ్రామాలలో దళిత కాలనీలకు సంబంధించి స్మశాన వాటికలో కంప చెట్టు తొలగింపు, అలాగే స్మశానానికి వెళ్లే దారులను మట్టి రోడ్లు వేయించడం మండల వ్యాప్తంగా పనులు వేగవంతంగా జరుగుతు న్నాయి. దళితులకు సంబంధిం చిన స్మశాన వాటికలను చెట్టును తొలగించి జెసిపిలతో శుభ్రం చేయడంతో పలు గ్రామాలలో దళిత కాలనీవాసులు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఎన్నో సంవత్స రాల నుండి చాలా అధ్వానంగా స్మశాన వాటిక లేక పోవడానికి కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. ఈ విషయంపై దళిత నాయకులు చొరవతో స్మశాన వాటికి వెళ్లే రహదారిని శుభ్రం చేయడంతో పయ్యావుల బ్రదర్స్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవకు, పయ్యావుల శ్రీనివాసులకు, రుణపడి ఉంటామని నాగిరెడ్డిపల్లి గ్రామ దళితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హరి, రాజశేఖర్, రవి,వేణు, శ్రీనివాసులు, వెంకటరాముడు, అంకె రామాంజనేయులు పాల్గొన్నారు.

## తాడిమర్రి అమ్మవారి శాలల్లో కోలాహలంగా వసంతోత్సవాలు



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** గ్రామంలోని ప్రసిద్ధ అమ్మవారి ఆలయంలో వసంతోత్సవాలు ఆర్భాటంగా నిర్వహించబడ్డాయి. ఉత్సవాలలో ఆర్య వైశ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉత్సవాల ప్రారంభం ప్రత్యేక పూజలతో జరిగింది. ఆలయ పూజారులు వేద ఘోషల నడుమ అమ్మవారికి అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. వసంతోత్సవాల సందర్భంగా ఆలయం విద్యుత్ దీపాలతో అలంకరించబడి, శోభాయమానంగా మెరిసిపోయింది. సాయంత్రం సమయంలో నిర్వహించిన పవళింపు సేవ కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. అనంతరం అన్నదానం ఏర్పాటు చేయబడింది, ఆలయ కమిటీ సభ్యులు ముంటి మడుగు ప్రసాద్ మాట్లాడుతూ, “ప్రతి సంవత్సరం వసంతోత్సవాలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటాం. ఇది మా గ్రామ సంస్కృతికి అద్దం పడే కార్యక్రమం” అని తెలిపారు. వేడుకల్లో భాగంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది ఉట్టి కొట్టు కార్యక్రమం జరిగింది ., ఆర్య వైశ్యులు గోవర్ధన్, సాయి గణేష్, ప్రజ్వాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజరాజేశ్వరి రథోత్సవం




## శమీవృక్షాల దర్శనానికి పోటెత్తిన భక్తులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బొమ్మక్కపల్లి గ్రామంలో వెలిసిన శ్రీరాజరాజేశ్వరి రథోత్సవం విజయదశమి పండుగ సందర్భంగా గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. శరన్నవరాత్రుల్లో భాగంగా వివిధ రూపాల్లో అమ్మవారిని అలంకరించి పూజలు గావించారు. ప్రతి సంవత్సరం దశమిరోజున అమ్మవారి రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా అర్చకులు ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవవిగ్రహాన్ని రథోత్సవంలో వుంచి ఊరేగించారు. ఈ రథోత్సవంలో మండల ప్రజలతోపాటు కర్నాటక ప్రాంతం నుండి భక్తులు అశేషంగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి, రథోత్సవాన్ని తిలకించారు. అలాగే పట్టణంతో పాటు గ్రామాల్లో దసరా సంబరాలు మిన్నంటాయి. బందుమిత్రులు, కుటుంబసభ్యులతో కలిసి పిండివంటలతో చేసిన విందును ఆరగించారు. సాయంత్రం వేళ భక్తులు శమీవృక్ష దర్శనం కోసం పోటెత్తారు. అలాగే అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శమీ పత్రిని తల్లిదండ్రులు, పెద్దలు, గురువులకు ఇచ్చి, పాదాభివందనం గావించి. ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవ మూర్తులను పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు.

# నేడు కొల్హాపూర్ యాత్ర



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** మహారాష్ట్రలో ఉన్న కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం కొరకు, అక్కడ జరిగే వివిధ కార్యక్రమంలో పాల్గొనుటకు అక్టోబర్ 4వ తేదీ శనివారం రోజు కొల్హాపూర్ యాత్ర నిర్వహిస్తున్నట్లు శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి దేవనూరు సుందరం విజయ్ కుమార్ తెలిపారు. విజయదశమి పర్వదినం శుభ సందర్భముగా కొల్హాపూర్ యాత్రకు సంబంధించిన ప్రచార సామాగ్రిని విడుదల చేశారు. అనంతపురం రెండవ రోడ్డు చివర హెచ్ ఎల్ సి కెనాల్ కు సమీపంలో గల శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారి ఆలయములో. ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవనూరు సుందరం విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ నెల ఆరవ తేదీ ప్రముఖ దత్తాత్రేయ క్షేత్రములుగా గుర్తింపు పొందిన నరసోబా వాడి, అవుదుమ్బర్ క్షేత్రములలో దత్తాత్రేయుడిని దర్శించుకొని, అక్కడ నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొంటామన్నారు. ఈనెల ఏడవ తేదీ ఆస్వయుజ మాస పౌర్ణమి రోజు కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారి సన్నిధిలో, కొల్హాపూర్ నగర వీధులలో భిక్షాటన, అమ్మవారి పల్లకి సేవ, భజన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 8వ తేదీ కొల్హాపూర్ నుండి బయలుదేరి, 9వ తేదీ అనంతపురం నగరానికి చేరుకుంటామన్నారు. అనంతపురం నగరం నుండి శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారి ఆలయము తరపున దాదాపు 100 మంది వలి స్వామి భక్త బృందం ఈ యాత్రలో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.

# శాంతి, అహింస బాపూజీ ఆయుధాలు



## నేటి యువత గాంధి అడుగుజాడల్లో పయనించాలి
## మహాత్మగాంధీ జయంతి వేడుకల్లో మెట్టు గోవిందరెడ్డి

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** శాంతి, అహింస ఆయుధాలుగా బాపూజీ మహాత్మాగాంధి దేశానికి స్వాతంత్ర్యం సాధించాడని, నేటి యువత జాతిపిత అడుగుజాడల్లో పయనించాలని వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక తన స్వగృహంలో ఆయన ఆధ్వర్యంలో గురువారం మహాత్మగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే దేశ మాజీ ప్రధాని లాల్బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను కూడా నిర్వహించి నివాళులర్పించి, సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ కేవలం స్వాతంత్ర్యోద్యమం మాత్రమే చేయలేదని, అదే సమయంలో సమకాలీన సామాజిక సమస్యలపై పోరాటాలు చేశాడన్నారు. అస్పృశ్యత, మద్యపానం, దారిద్ర్యం, నిరక్షరాస్యత, వర్ణ, వర్గ వివక్షలపై పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఆయన చేసిన ప్రతి ఉద్యమంలో మానవత్వం ప్రస్ఫుటంగా అగుపించేదన్నారు. అలాగే గ్రామస్వరాజ్యంతోనే రాష్ట్రాలు, దేశాలు అభివృద్ధి చెందుతాయని గాంధీ పేర్కొనగా, జై జవాన్, జై కిసాన్ అనే నినాదాలతో దేశాన్ని కాపాడడం కోసం జవాన్, దేశప్రజల ఆకలి తీర్చడం కోసం రైతు (కిసాన్) ముఖ్యమని లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి చాటాడన్నారు. ఆ ఇద్దరి నాయకుల ఆశయాలతో యువత ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి పొరాళు శివ, వైఎస్సార్సీపీ పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, కౌన్సిలర్ ఫకృద్దీన్, నాయకులు నిజాం, బషీర్, బోర్వెల్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు




రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం ఎమ్మెల్యే. ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయదశమి రోజున (గురువారం) అట్టహాసంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన టీడీపీ నాయకులు , కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ కార్యాలయానికి తరలివచ్చి ఎమ్మెల్యేకు పూలబొకేలు, పండ్లు ఇచ్చి, శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కొంతమంది భారీ కేకులను తెచ్చి ఆయన చేత కట్ చేయించి, స్వీట్లు తినిపించారు. జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కాలవ ఉదయం పట్టణంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఉప్పొంగిన అర్బనోత్సాహం..

**జన సందోహం నడుమ అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో అమ్మవారి శోభయాత్ర..**

**2 వేల మందికి పైగా పాల్గొన్న అనంత ప్రజలు ప్రత్యేకా**

**కర్షణగా నిలిచిన నవదుర్గలు.. కోలాటం బృందాలు.. గొరవయ్యలు..**

**పురవీధుల్లో మార్మోగిన దుర్గాభవాని నామస్మరణ...**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి

అనంతపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ జే ఎల్ మురళీధర్ ఆధ్వర్యంలో పాలకవర్గం సహకారంతో గత పది రోజులుగా దేవి శరన్నవరాత్రులను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు ఒక్కో విశిష్ట అలంకరణతో అమ్మవారు భక్తులకు దర్శన భాగ్యం కల్పించగా అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళీధర్ ఆధ్వర్యంలో పాలకవర్గం సహకారంతో ప్రజా ప్రతినిధులు, వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి, ఘనంగా సన్మానించారు. లహరి డాన్స్ అకాడమీ మాస్టర్ హరి పర్యవేక్షణలో శిష్య బృందం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంత నగర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని చైర్మన్ మురళీధర్ దంపతులు ఎంతో భక్తి శ్రద్ధలతో వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ హెూమాన్ని విజయవంతంగా నిర్వహించారు. విజయదశమి నాడు విశేష పూజలు అందుకున్న అమ్మవారు శుక్రవారం ఉద్వాసనకు బయలుదేరారు. చైర్మన్ జేఎల్ మురళి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అట్టహాసంగా శోభయాత్ర ప్రారంభమైంది. అమ్మ దుర్గ భవాని నామస్మరణతో పురవీధులు మారుమోగగా... ఈ శోభాయాత్రలో నవదుర్గలు, కోలాటం బృందాలు, గొరవయ్యలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దుర్గమ్మకు ఉద్వాసన పలికేందుకు నగరానికి చెందిన దాదాపు 2000 మందికి పైగా అనంత ప్రజలు ఈ శోభాయాత్రలో పాల్గొనడం విశేషం. అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్లు చంద్రశేఖర్, వడ్డే మని, డైరెక్టర్లు సుంకర రమేష్, గోల్డ్ బాషా, వడ్డే వెంకట్రాద్రి, చింతా , కృష్ణ కుమార్ భాస్కర్, అనిల్ నాయుడు, రోళ్ళ భాస్కర్, బ్యాంక్ సీఈఓ విజయ భాస్కర్, కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రాయల్ మురళి బ్యాంక్ సిబ్బంది, పెద్ద ఎత్తున నగర ప్రజలు పాల్గొన్నారు.



# ఆలయ నిర్మాణానికి భారీగా విరాళాలు అందిస్తున్న దాతలు

**హిందూపురం మేజర్ న్యూస్ :** స్థానిక పట్ట ణంలోని సడ్లపల్లి లో శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నిర్మాణం కొరకు భారీగా విరాళా లను అందజేస్తున్నారు. నూతనంగా దేవాల య పునః ప్రతిష్ట చేస్తున్న శ్రీ ఆంజనే యస్వామి దేవాలయానికి ఎంతో చారిత్రక చరిత్ర గలదని, గత 500 సంవత్సరాల క్రితం వ్యాసరాయల మహర్షి చేతుల మీదుగా ఆంజనేయ స్వామి మూలవిరాట్ విగ్రహం ప్రతిష్టించినట్లు పూర్వికులు పేర్కొంటున్నారు. కోరిన కోరికలు తీర్చే దైవంగా భావించే ఈ ప్రాంత ప్రజలకు అపారమైన నమ్మకం, అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రతి శనివారం ఆయా పండుగల పర్వదినాల్లో ప్రత్యేక పూజ లు నిర్వహిస్తుంటారు. ఎంతో చారిత్రక చరిత్ర గల ఆలయం పున ప్రతిష్ట గావించి( జీర్ణోద్ధారణ) స్వామి యొక్క మహిమ నలు మూలాల చాటాలని గ్రామస్తులు నిర్ణయించు కున్నారు. ఇప్పటికే గ్రామస్తులు, దాతల సహకారంతో ఆలయ నిర్మాణం జరుగుతోం దన్నారు. అందులో భాగంగా కడగత్తూరుకు చెందిన కెజె రాజగోపాల్ రెడ్డి, బీసీ షర్మిలలు రూ. 25,116లు, పెద్దానపల్లికి చెందిన రంగా రెడ్డి, బీసీ రాధలు రూ. 25,116లు, సడ్లపల్లికి చెందిన ఎం. హెచ్ పాపిరెడ్డి ఫ్యామిలీ రూ. 30వేలు, వి. కృష్ణ మూర్తి రూ. 10,116లను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, సిమెంట్ వెంకటేష్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, లింగారెడ్డి, గోవింద్ రెడ్డి, నారాయణప్ప, కృష్ణారెడ్డి, లోకేష్ తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### డి.ఇ.ఒ. పూల్ భాషా పండితులకు

# పదోన్నతుల పట్ల హర్షం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : గత 6 సం,లుగా ప్రమోషన్లు లేక బదలీలు మరియు నియామకాల సమయంలో స్థాన చలనం పొందుతున్న భాషా పండితులు తెలుగు, హిందీ, సంస్కృతం ఉర్దూ పండితుల ఇబ్బందులను బాధలను అర్థం చేసుకొని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను రాష్ట్ర ఉన్నతాధికారులను పండితుల పట్ల సానుకూలంగా స్పందించి దసరా పర్వదినాన పండితులకు కలిసి పలుమార్లు సమస్యలను వివరించారు. విద్యాశాఖ మంత్రి ముందస్తు దీపావళి కానుకగా వారి జీవితాల్లో వెలుగులు నింపినందులకు విద్యాశాఖ మంత్రికి, రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులకు సమస్యల పరిష్కారంలో అలుపెరగని రాష్ట్ర నాయకులకు అనంతపురం జిల్లా అధ్యక్షులు హనుమేష్, ప్రధాన కార్యదర్శి జి.తులసి రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సి. ఎర్రి స్వామి, జిల్లా సీనియర్ నాయకులు గురివి రెడ్డి, గోపాల్, రవికుమార్, సంజీవకుమార్, నవీన్ హర్షం వ్యక్తం చేశారు.





## ఉచిత వాస్తు సలహాలకు ప్రజల నుండి విశేష స్పందన...

**ప్రముఖ వాస్తు పండిట్, భూమా నంద ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు ధనుంజయ స్వామి.**

మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణ పరిధిలో ఉన్న శ్రీ భూమా నంద ఆశ్రమంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వాస్తు సలహాలకు ప్రజల నుండి విశేష స్పందన వచ్చినట్లు ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ వాస్తు పండిత్ ధనుంజయ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి నెల మూడవ తేదీన ఆశ్రమంలో ఉచిత వాస్తు సలహాలను ప్రజలకు అందిస్తామన్నారు. ఈ ఉచిత వాస్తు సలహాలకు కర్ణాటక, తెలంగాణ, తమిళ నాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చి వాస్తూ సమస్య లను నివృత్తి చేసుకుని వెళ్తారన్నారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలకు ఆశ్రమంలో ఆతిథ్యం అందిస్తామన్నారు. అదేవిధంగా ఆశ్రమంలో నిరంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

### ట్రాక్టర్ ట్రాలీ నుంచి జారిపడి

# ముగ్గురు వృద్ధ మహిళా కూలీలకు గాయాలు





**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని హళ్లికేర గ్రామపంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో పత్తి చేనులో పత్తి విడిపించడానికి కూలీకి వెళ్ళిన వృద్ధ మహిళలు ట్రాక్టర్ ట్రాలీ నుంచి జారిపడి ముగ్గురు మహిళలకు స్వల్ప గాయాలు తగిలినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడిన లక్ష్మీపురం గ్రామానికి చెందిన మారమ్మ, లక్ష్మమ్మ,జయమ్మ లను స్థానికులు రొల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రథమ చికిత్సను అందించారు. అక్కడి వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం మారమ్మ లక్ష్మమ్మలను హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా జయమ్మకు కాళ్లు చేతులు విరగడంతో అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు సమాచారం. ట్రాక్టర్లోని హైడ్రాలిక్ పంపులోని ఆయిల్ తక్కువ ఉన్నందున అన్లోడ్ చేయడానికి వెళ్లి ఒకసారి ట్రాలీ ఎత్తగా అది పని చేయక, కూలీలను ట్రాలీలో కూర్చోబెట్టుకొని తీసుకెళుతుండగా రోడ్డు ఎగువన ఉన్నప్పుడు ట్రాలీ దిగువన ఉన్నప్పుడు హైడ్రాలిక్ లో ఆయిల్ పెరిగి ట్రాలీ పైకి లేవడంతో ట్రాలీలో కూర్చున్న ముగ్గురు మహిళలు ప్రమాదవశాత్తు కిందపడి స్వల్ప గాయాలతో బయటపడి పోయారు.